వైవాహిక కుటుంబ సలహా

Acc. No - 10,028

రచన

మల్లాది సుబ్బమ్మ

ఎం. వి. రామమూర్తి

ఎం. రాధారమణయ్య

కుటుంబ సలహా కేంద్రం
(మహిళాభ్యుదయ సంస్థ విభాగం)
9, ఎం. ఐ. జి. హెచ్. కాలనీ, మెహిదీపట్నం
హైదరాబాద్ – 500 028

విషయసూచిక

వైవాహిక కుటుంబ సలహా

పుట

1. ఎవరికి? ఎందుకు?
—మల్లాది సుబ్బమ్మ 1

2. ప్రయోజనాలు – ఉపయోగాలు
—ఎం. వి. రామమూర్తి 11

3. విధాన మార్గాలు
—ఎం. రాధారమణయ్య 25
M. A. Litt, Socialogy & Social work

4. వైవాహిక జీవితం : సఖ్యత–సామరస్యం
—మల్లాది సుబ్బమ్మ 35

వైవాహిక, కుటుంబ సలహా
ఎవరికి? ఎందుకు?

— మల్లాది సుబ్బమ్మ

భారతదేశంలో స్త్రీల స్థితి శోచనీయంగా ఉంది. కొన్ని ప్రాంతాలలో వారిని ణమున్న వస్తువులుగా చూస్తున్నారు. మరికొన్ని సమాజాలలో వారిని ద్వితీయ జి పౌరులుగా పరిగణిస్తున్నారు. వారికి పురుషులతోపాటు సమానస్థాయి గౌరవం ంచటం లేదు. వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అనేక కష్ట ్టాలకు గురి అవుతున్నారు. వారి ఇక్కట్లు ఒక రంగానికి పరిమితం కావటం ు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, కౌటుంబిక రంగాలన్నింటా ు విపక్షకు, స్వేచ్ఛాలేమికి లోనవుతున్నారు. వారికి కలిగే బాధను తొలగించాలని మాజిక సంస్కర్తలు, స్వచ్ఛంద సంస్థలవారు ప్రభుత్వాలు వైవాహిక సలహా ్రాలను, కుటుంబ సలహా కేంద్రాలను నెలకొల్పి వీలయినంత సాయం చేయడం గుతున్నది.

ఏ ఏ సందర్భాలలో సలహా దొరుకుతుంది?

టుంబికం ; ఆడపిల్ల జీవితానికి పెళ్ళి ముఖ్యలక్ష్యంగా, ఆదర్శంగా రూపొం ది. ఆమెకువివాహం గమ్యం. పిల్లపుట్టినదిమొదలు ఆమె వివాహప్రసక్తి ఉదయి ంది. మగపిల్లవానికి చదువు, ఉద్యోగం ముఖ్య విషయాలట. ఆమెకు మాత్రం ండ్లి తప్పనిసరి అట. పెండ్లిమాటతో ఆమె కష్టాలు మొదలుకావు. పుట్టుకతోనే ారంభమవుతున్నాయి. బాలుగను బాలికలను పెంచే తీరులోనే తేడా ఉంటు ది. పని, పెంపకం, పోషణ, పరిగణన ఇట్లా అన్నింటిలోనూ వివక్ష చోటు ుకుంటున్నది.

ళ్ళి : ఆడపిల్లకు పెళ్ళి ఒక సింహస్వప్నం. భర్తతో కాపురాన్ని గురించి కాదు విషయాన్ని గురించి ఆమె తీయని కలలు కంటుంది. పెండ్లి కావడం ఎలా? ; అందచందాలు, చదువు, సంస్కారం, కుటుంబ సంప్రదాయం, గుణగణాలు) లెక్కలోకి వచ్చే రోజులు గతించాయి. వరకట్నం ఇస్తేగాని, లాంఛనాలు ్వటానికి అంగీకరిస్తేగాని పెళ్ళికి అంగీకరించరు మగపిల్లవాని తల్లిదండ్రులు. ళ్ళి అనగానే కొండ ఎక్కి కూర్చుంటాడు వరుడు. తనకు పెళ్ళి అక్కరలేద ట్లు, పెళ్లాడటానికి అంగీకరించి తనేదో ఎవరినో ఉద్ధరించినట్లు మాట్లాడతాడు. ల్లను యావజ్జీవం పోషించటానికి అతనికి ప్రోత్సాహక చర్యగా వరకట్నం

ఇవ్వాలటి. నిజానికి అది జీవితాంతం ఆ పనికి సరిపోతుందా ? చాలదు. మరి ఎందుకు అడుగుతున్నారు ? తాత్కాలికంగా అతనికి ఖర్చు తగ్గించటానికేమో! అదీకాదు. ఎందుకంటే అవసరం కన్నా ఎక్కువ తీసుకుంటున్నాడు కదా! అదేదీ కాదు. మగవాడు ఆడదానికన్న అధికుడు అనే భావానికి నిదర్శనమా? ఈ మాటలో చాలావరకు సత్యం ఉన్నది. దీనిని నిరూపించుకోవటానికి వరకట్నం పెద్ద ఎత్తున అడగటం, శక్తిలేకపోయినా ఇవ్వటం జరుగుతున్నది.

లాంచనాలు, బహుమతులు :

మర్యాద సూచకంగా ఇష్టపూర్వకంగా ఇచ్చి పుచ్చుకునే బహుమతులు శుభంగా జరిగే వివాహంలో ప్రముఖ పాత్ర వహించి వాతావరణాన్ని కలుషితమూ, దుఃఖభాజనమూ చేసే స్థితికి వచ్చాయి. ఇపుడు మగపిల్లల తల్లిదండ్రుల స్వలాభాపేక్షకు చిహ్నాలయినాయి. మగపిల్లవాని పెళ్ళంటే లాభసాటి వ్యాపారమయ్యింది. అబ్బాయి పెళ్ళిద్వారా వచ్చిన డబ్బు, పెళ్ళిలో చేసిన ఆదాయం తమ కుమార్తె వివాహానికి వాడే ఉద్దేశ్యంతో ఆడపిల్ల తల్లిదండ్రులవద్ద గుంజడం జరుగుతున్నది. తమ పెళ్ళికి కావలసిన ధనాన్ని తన సోదరులు వరకట్నం ద్వారా సంపాదించి పెట్టాలని కుటుంబంలోని ఆడబిడ్డలు తహతహ లాడటం కన్పిస్తుంది. దాంతో పెళ్ళి అయి ఆ అమ్మాయి కాపురానికి వచ్చేటప్పటికే ఆడబిడ్డకు ఆమెకు విరోధ భావాలు కలుగుతాయి. తన తల్లిదండ్రులను బాధించి వరకట్నం పేరుతో డబ్బు గుంజిన అత్తగారిమీద, దోహదం చేసిన ఆడబిడ్డమీద, లాంఛనాల పేరుతో తన తండ్రిని బికారిని చేసిన భర్త సోదరి మీద ద్వేషభావంతో ఆమె అత్తింట అడుగు పెట్టుంది. అత్తాకోడళ్ళమధ్య, ఆడబిడ్డ, వదిన,మరదళ్ళ మధ్యరుసరుసలు, ఈసడింపులు, వైరుధ్యాలు కార్పణ్యాలు,ద్వేషాసూయలు వెల్లివిరుస్తాయి.దాంతో భార్యాభర్తలమధ్య కలతలు, చీకాకులు, అభిప్రాయభేదాలు, కొట్లాటలు తప్పనిసరిగా వస్తాయి. మెయిల్లు బండిలాగా త్వరత్వరగా ఇంటికి రావలసిన భర్త గూడ్సు బండిలాగ ఆఫీసునుండి, కర్మాగారం నుండి కాళ్ళీడ్చుకుంటూ వస్తాడు. గుమ్మం దగ్గర తల్లి భార్యమీద చెప్పవలసిన సాడీలన్నీ జాబితాగా ఏకరువు పెడుతుంది. గదిలోకి పోతే భార్య దండకం ఎత్తుకుంటుంది. అందులో ఆమె తప్పేమున్నది. గంపెడంత బలగాన్ని పుట్టింట విడిచి ఒక్కతే అత్తింటికి కాపురానికి వచ్చిన ఆమెకు భర్త ఒక్కడే రక్షకుడు? దిక్కు. స్నేహితుడు. ఆ మాటకు వస్తే సర్వస్వమూను. కనుక తన గోడు అతనికి వినిపిస్తుంది. బాధలోఉన్న వ్యక్తికి ఉచితానుచితాలు తోచవు. ఆ రోజంతా తనుపడ్డ బాధ, అత్తా ఆడబిడ్డల ఆరళ్ళ వల్ల తనకు కల్గిన మనోవ్యధ

ఒక్కసారిగా పెల్లుబుకుతుంది. భర్తకు అశాంతి కలుగుతుంది. ఆమెపై విసుక్కుంటాడు. ఆమె మనోవ్యథకు అంతుండదు. విశ్రాంతికని అతడు బైటికి వెళ్తాడు. క్లబ్బులకు పోవటం, పేకాట ఆడటం, త్రాగటం, వృథాగా కాలాన్ని దుర్వ్యయం చేసుకుంటూ తన దేహాన్ని మనస్సును పాడుచేసుకోవటం సంభవిస్తున్నది.

ఇంట్లో విధవాడపడుచు ఉంటే ఆమె సంసార సుఖానికి నోచుకోలేదు కనుక ఆమె కోడలిపై అసూయ పెంచుకుంటుంది. ఆమె పైన లేనిపోని సాడీలు చెప్తుంది, నిందలు వేస్తుంది. తన తల్లిచేత, సోదరునిచేత ఆమెను తిట్టిస్తుంది. ఇదీ ఆమె వరస భర్తను వదిలిపెట్టి పుట్టింటికి చేరిన ఆడబిడ్డ కూడా ఇలాగే ప్రవర్తిస్తుంది. దాంతో ఇంటికోడలు పరిస్థితి కుడితిలోపడ్డ ఎలుకలా ఉంటుంది.

కొన్ని సందర్భాలలో భార్యకు సర్దిచెప్పలేక, తన తల్లిని శాసించలేక, ఆడబిడ్డ ఆగడాలను ఆపలేక అతడు అయోమయావస్థలో పడి తన సుఖాన్ని ఇతరత్రా వెదుకనారంభిస్తాడు. సాని కొంపలకు యాత్రలు సాగిస్తాడు. కబుర్లకోసం మిత్రుల పంచన చేరతాడు. దుర్వ్యసనాలకు లోనవుతాడు. దుబారా ఖర్చులకు పూనుకుంటాడు. అశాంతి అతనిని వెన్నాడుతుంది. కొన్ని సందర్భాలలో వయసు మళ్ళిపోయినా ఇంకా వివాహం కాని యువతి తటస్థిస్తుంది. సర్వసాధారణంగా ఆమె సంపాదనపరురాలు, ఒంటరి అయి ఉంటుంది. ఆమె కుటుంబ పోషణ చేస్తున్నందున ఆమె ఇష్టారాజ్యం సాగుతుంది. ఆమెను అడ్డుపెట్టేవారు ఉండరు. ఆమె ఇతనిని చేరదీస్తుంది. ఓదారుస్తుంది, సేదదీరుస్తుంది, మనశ్శాంతిని ప్రసాదిస్తుంది. కృతజ్ఞతా సూచకంగా అతడు ఆమెకు సన్నిహితుడవుతాడు. అలా అతనికి మరో స్త్రీతో సంబంధం ఏర్పడుతుంది. ఇల్లాలిని నిరాకరిస్తాడు. చివరకు వదిలేస్తాడు. ఆ పరిస్థితిలో అత్త ఆడబిడ్డలు విజృంభిస్తారు. కోడలును చంపివేస్తే అతనికి మరో పెళ్ళి చేయవచ్చని ఆశిస్తారు. మరికొంత పైకం కట్నంగా వస్తుంది, ఆడబిడ్డకు లాంఛనాలు వస్తాయి, అత్తకు గౌరవ మర్యాదలు వస్తురూపంగా జరుగుతాయి. ఈ ఆలోచనలతో కోడలుపిల్లను కిరసనాయిలు పోసి సజీవంగా తగలేస్తున్నారు. కొన్ని కేసులలో భర్త సంపూర్ణంగా సహకరించటం కూడా కద్దు. వరకట్న మరణాలు పెచ్చు పెరుగుతున్నాయి.

ఇలా చెపితే చాలమందికి బాధ కలుగుతుంది. అన్ని కుటుంబాలలో ఇలా జరగటంలేదు, ఏవో కొద్దిసంఖ్యలో ఉన్న కుటుంబాలను పేర్కొని సర్వసాధారణంగా ఇలా జరుగుతున్నదని ప్రచారం చేయటం ద్రోహం, అన్యాయం, అక్రమం

అని కొందరు కులీన స్త్రీలూ పురుషులూ ఘోషించటం కద్దు. నిజమే అన్ని కుటుంబాలలో ఇలాగే జరగదు. కుటుంబానికి కుటుంబానికి తేడాలుంటాయి. వరకట్నం తీసుకొనని కుటుంబాలు బహుస్వల్పం. కట్నం తీసుకోకపోయినా లాంఛనాలను ఆశించని కుటుంబాలు బహుఅరుదు. వేరసారపు పద్ధతిలో పీటిని గురించి ప్రస్తావించి స్వీకరించే కుటుంబాలు అత్యధిక సంఖ్యలో ఉంటున్నాయి. దీంతో మొదలవుతుంది పైన చెప్పిన కథ. రూపం మారవచ్చు, వైరుధ్య స్వభావం ఒక్కటే.

ఎంతో సంస్కారం ఉన్న కుటుంబాలలో కూడా అత్తా కోడళ్ళ మధ్య తగాదా తలెత్తుతుంది. కారణాలు అనేకం. అందులో ఏదో ఒకటి చాలు. వారిద్దరి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనటానికి. కొడుకు ప్రేమ తనపైన తగ్గిపోయిందని అత్తకు బాధ. తనకు ఆ ఆంట్లో మరెవ్వరున్నారని కోడలు అనుకొని భర్త అనురాగమంతా తనకే దక్కాలని కోడలు ప్రయత్నం. ఇందులో ఎవరి తప్పూ లేదు. పరిస్థితి ప్రభావం అంతే: అత్తాకోడళ్ళిద్దరూ మానసికబాధకు లోనవుతారు. మరో అంశం కూడా ప్రాధాన్యత వహిస్తుంది. కుటుంబానికి తను యజమానురాలు కనుక తన మాట నెగ్గాలని అత్తభావం. నేను ఇంత కట్నం తెచ్చాను, ఇంత డబ్బు పెట్టి మొగుడ్ని కొనుక్కున్నాను, అత్తగారి ఆజ్ఞలను పాలించటానికి నేను దాసీ దానిని కాదు...అని కోడలు యోచన. ఇద్దరూ చెరో రకపు మనస్తత్వంతో సంచరించనారంభిస్తారు. అధికారం కోసం, పెత్తనం కోసం పోరాటం ప్రారంభమవుతుంది. ఇలా ఎన్నో కుటుంబాలలో ఈ తగాదాలు చూడవచ్చును.

ఇదంతా వింటే స్త్రీలు సంకుచిత మనస్కులని, కుటుంబంలోని స్త్రీలవల్లనే ఈ తగాదాలు వస్తున్నాయని, స్త్రీ బుద్ధి ప్రళయాంతకం అని: స్త్రీలే స్త్రీలకు శత్రువులని పురుషులు త్వరపడి నిర్ణయాలు చేసి దులుపుకోవడం చూస్తున్నాం. అజ్ఞానంలో వున్న స్త్రీలు ఆమోదించడం జరుగుతున్నది. ఈ సమాజాన్ని శాసిస్తున్నదెవరు? ఈ సమాజంలో నీతిసూత్రాలను, ధర్మ ప్రవచానాలను వల్లిస్తున్నదెవరు? గృహ యజమానులెవ్వరు? మతాలను నెలకొల్పిందెవరు? ఎవరు కుటుంబాలలో ఆర్థిక వ్యవహారాలను అజమాయిషీ చేస్తున్నారు? ఎవరు అధికారాలను చలాయిస్తున్నారు? తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవటానికి తమ భార్యలను పావులుగా వాడుకుంటున్నది ఎవరు? శాసనాలు చేసేది, న్యాయస్థానాల ద్వారా, ప్రభుత్వ యంత్రాంగం ద్వారా రక్షకభటులద్వారా అమలు పరచేది ఎవరు? పురుషులే: అలాంటపుడు కుటుంబాలను జైళ్ళగా మార్చి, అందులో అత్తలను

ఖైదీ వార్డెన్‌లుగా తయారుచేసి కోడళ్ళపై కూతుళ్ళపై నిఘా వేయించేది పురుషులు కాక మరెవ్వరు? తమ చర్యలకు తాము బాధ్యత వహించక తప్పంతా అత్తమీద త్రోసే మామలను ఏమనాలి? తన ఇష్టం లేకుండా కట్నం తీసుకోవడం జరిగిందా? తనకు అక్కరలేక పోతే తన భార్య కట్నం అడగగలదా? అమాయకులయిన స్త్రీలను మభ్యపెట్టి, మోసగించి వారిచేత అవ్యక్తపు పనులు చేయించి, చేస్తుంటే చూస్తూ ఊరుకొని చివరకు తను పెద్దమనిషిగా పోజుపెట్టే మామను ఏమనాలి? ప్రధాన దోషి అతడు. మరోరకంగా ఆలోచిస్తే అతడు సమాజ ప్రభావానికి లోనయిన వ్యక్తి. అతడూ సంప్రదాయానికి, సమాజానికి బానిసే కావచ్చును. కాని దోషానికి బాధ్యతను నిర్ణయించవలసి వచ్చినపుడు కుటుంబ యజమాని అయిన తన భార్యమీద నెపంవేసి తను తప్పించుకొని పోలేదని గ్రహించాలి.

దుర్మార్గులయిన కోడళ్ళు :

ఇలా అని అత్తమామలను బాధించే కోడళ్ళు లేరనికాదు. వారి సంఖ్య బహుస్వల్పం. ఇతర దేశాలలో ప్రతిదానికి గణాంక లెక్కలుంటాయి. అమెరికాలో చికాగో నగరంలో ఏటా ఒక లక్షమంది స్త్రీలను భర్తలు కొట్టారట. మన దేశంలో మనకు అలాంటి లెక్కలు లేవు. అదే పనిగా పెట్టుకొన్న ప్రభుత్వ శాఖలు లేవు. అందుచేత ప్రతివ్యక్తి తన పరిమితమైన అనుభవాన్ని పురస్కరించుకొని సిద్ధాంతరీకరించడం ఆరంభిస్తాడు. ఒకటిలేక రెండుశాతంవున్న కోడళ్ళ దౌష్ట్యం ప్రదర్శించే కేసులు తీసుకొని సమాజం యావత్తు వారితో నిండిపోయిందనే వాదన్నారు.

కీలక ప్రశ్న :

కుటుంబాలలో కోడళ్లు చనిపోతున్నారు లేక చంపబడుతున్నారు. కాని అత్తలు చంపబడటంలేదే! కొడుకులు మామలు భద్రంగా క్షేమంగా ఉన్నారే! ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పి తరువాత సమస్యను గురించి విశేషణకు దిగడం న్యాయం.

ఇంతవరకు సమష్టి కుటుంబాలలో కోడళ్ళపై జరిగే అత్యాచారాలను గురించి వ్రాయడం జరిగింది. ఇక భార్యా భర్త విడిగా ఉన్నపుడు వారి మధ్య వస్తున్న తగాదాలు, కొట్లాటలు వీటిని గురించి కూడా మనం చర్చించాల్సిఉంటుంది.

పూర్వంలాగా కాకుండా ఇపుడు వివాహాలు వధూవరులకు బాగా వయస్సు వచ్చిన తరువాత జరుగుతున్నాయి. అప్పటికి ఇరువురికి అలవాట్లు, అభిరుచులు, అభిప్రాయాలు గట్టిపడుతున్నాయి. దాంతో ఇద్దరిమధ్య సర్దుకునే స్వభావం నశించి ఇరువురు మామాటే నెగ్గాలని తాపత్రయ పడతారు. ఈ పరిస్థితి సంఘర్షణకు దారి

తీస్తుంది. అంతేగాక భార్యాభర్తలు తమ పుట్టిళ్ళను వదలి వచ్చినా ఆ వాసనలు పోవు. భర్త అస్తమానమూ భార్యను తన తల్లితో పోల్చి ఆమెను నిందిస్తాడు. భార్య తన భర్తను తన తండ్రితో పోల్చుకుని అతనిని తప్పుపట్టడం సాగిస్తుంది. ఇలా కలతలు పెచ్చుపెరుగుతాయి. భర్త పురుషాధిక్య సమాజపు విలువలను తమవిగా చేసుకొని భార్యపై పెత్తనం సాగిస్తాడు. ఆమె నిరసిస్తుంది. అలాగే తగాదాలు వస్తాయి. పెళ్ళి కాగానే ఇరువురు అన్యోన్యంగా ఉంటారని అనుకోవడం పొరపాటు. అనురాగంతో కలసి మెలసి ఉండటానికి ఇరువురూ కృషి చేయాలి. అది యాంత్రికంగా జరిగే పనికాదు. ప్రేమించడం, ప్రేమింపబడటం ఒక కళ. దానిని అభ్యసించాలి. ఆమె కాపురానికి వచ్చిన కొత్తలో వారిద్దరి మధ్య కామం పెచ్చు పెరుగుతుంది. దాని ఉధృతం తగ్గిన తరువాత మోహం ప్రవేశిస్తుంది. ఇది ఇరువురి మధ్య ప్రేమగా మారడానికి ఎంతో యత్నం అవసరం. ఈ యత్నం చేయడానికి ఇరువురికి సహనం, ఓపిక, పట్టుదల కావాలి. ఇరువురికి ఈ గుణాలు ఉండటం కష్టం. దాంతో చిర్రుబుర్రుమంటూ పోట్లాడుకుంటారు. భార్యాభర్తల మధ్య ఉండవలసిన నమ్మకం, పరస్పర విశ్వాసం సన్నగిల్లుతాయి. అపుడు పురుషుడు మరొక స్త్రీ సాంగత్యాన్ని అభిలషించటం జరుగుతుంది. సాధారణంగా ఇటువంటి విషయాలలో స్త్రీ తొందర పడదు. సమాజపు కట్టుబాట్లు ఆమెను హద్దు దాటనివ్వవు. పురుషుడికి ఆ భయంలేదు. అతడు స్వైర విహారం సాగిస్తాడు.

కొంతమంది పురుషులకు మానసిక జాడ్యాలు ఉంటాయి, అస్తమానమూ భార్యను అవమానించటం, నసపెట్టటం సాగిస్తుంటారు. కొంతమంది తమ భార్యలను హింసించి ఆమె బాధపడుతుంటే సంతోషిస్తుంటారు. కొంతమందిలో స్వార్థపరత్వం పరాకాష్టకు చేరుతుంది. భార్యాపిల్లలు ఆకలితో నకనకలాడుతున్నా, తను వారి యెదుట సుష్టుగా తిని త్రాగుతుంటారు. వచ్చిన ఆదాయాన్నంతా త్రాగుడు జూదంలాంటి వ్యసనాలకు ఖర్చుపెడతారు. భార్యలు పనిపాటలు చేసుకొని కాస్తో కూస్తో సంపాదించుకుని గుట్టుగా గౌరవంగా ఇల్లు గడుపుకుంటూ కాలం వెళ్ళబుస్తుంటే భర్తలు తమ వ్యసనాలకు పైకం కావాలని భార్యల పైకాన్ని బలవంతాన లాక్కుపోతున్నారు. ఈ దుర్భర పరిస్థితిని సహించలేకపోతున్నారు. కాపురాలు దెబ్బతింటున్నాయి.

కుటుంబాలలో స్త్రీల బాధలకు కారకులెవ్వరు?

భర్తల ప్రవర్తన,అత్త ఆడబిడ్డలఆరళ్ళు, మామల ఉదాసీనతనుగురించివివరణ వచ్చింది. మరొక అంశాన్ని ప్రస్తావించాలి. కూతురు తనఅత్తగారింట తన యెడ

జరుగుతున్న అత్యాచారాలను, అన్యాయాలను, అక్రమాలను తల్లిదండ్రులకు చెప్పుకుని తన అత్తగారి ఇంట్లో కాపురం చేయలేనని, తన జీవితానికే ప్రమాదమని ఘోషించినా చెవిన పెట్టక "నీకు అత్తిల్లే శరణ్యం. నీవు భర్తను విడిచి పుట్టింటికి వస్తే మా పరువు పోతుంది" అని చెప్పి తిరిగి అత్తగారింటికి నెట్టి ఆమెను వారు చావుదెబ్బలు కొట్టినా పట్టించుకోక చివరకు వారు చంపితే ఘోరున ఏడ్చే తల్లిదండ్రులది తప్పు కాదా? పెళ్ళి కాగానే తమ బాధ్యత అయిపోయినదని తలచే ఆడపిల్ల మాతాపితలది తప్పుకాదా? "భర్త దుష్టుడయినా, దుర్మార్గుడయినా, నీచుడయినా, పతితుడయినా అతనితోడిదే నీ జీవితమని" ఆడపిల్లకు చిన్నప్పటినుండి పాఠాలు నూరిపోసి సాగనంపే తల్లితండ్రులది కాదా? వారి నడతను నిర్దేశించే పురుషాధిక్య సమాజపు నీతిది కాదా?

కుటుంబంలో వచ్చే సమస్యలు

1. భార్యలపై హింస; కొట్టటం
2. భార్యను వదిలివేయటం; లేక పోషించక పోవటం
3. భార్యను వేధించటం; ఆమెయెడ దుర్మార్గంగా ప్రవర్తించటం
4. భర్త మరోస్త్రీతో సంబంధం పెట్టుకోవడం; మరో స్త్రీని వివాహమాడటం
5. స్త్రీని కుటుంబసభ్యులు అయిన పురుషులు మానభంగం చేయటం
6. భార్యకాని భర్తకాని త్రాగుడు, మాదక ద్రవ్యాల వాడకంలాంటి దురలవాట్లకు లోను అవటం
7. భార్యాభర్తలు వేరుగా ఉండాల్సి వచ్చినపుడు పిల్లల పోషణ, సంరక్షణ బాధ్యత
8. భార్యాభర్తలు ఒక ఇంట్లోనే ఉంటున్నా ఇద్దరి మధ్య కలతలు, సర్దుకు జీవించలేక పోవటం
9. మానసిక రుగ్మతలు
10. కట్నం ఇవ్వలేక ఆడపిల్లలకు, ఓలి ఇవ్వలేక పురుషులకు పెళ్ళికాక పోవటం
11. వరకట్నాన్ని బహుమతులను అడిగినా భార్యకు తిరిగి ఇవ్వక పోవడం
12. భర్త నిరాదరణకు గురి అయి అతనిచేత ఇంటినుండి గెంటివేయబడిన స్త్రీకి ఆశ్రయం, రక్షణ లేకపోవటం
13. స్త్రీ పురుషుల దాంపత్య జీవితంలో అజ్ఞానంవల్ల, దురంహాకారం వల్ల వచ్చే ఒడిదుడుకులు. ఇలా ఎంకెన్నో !

సామాజికం

స్త్రీని కేవలం సంతానాన్ని కనటానికి సాధనంగా పరిగణించే సమాజంలో, సెక్సు సింబల్‌గా మాత్రమే గుర్తించే సమాజంలో స్త్రీలను గౌరవించడం జరుగదు. సంస్కారంలేని పురుషులు, పురుష దురహంకార సమాజపు అలవాట్లను, ఆలోచనలను, కుసంస్కారాన్ని పుణికి పుచ్చుకున్న యువకులు, మధ్యవయస్కులు, వృద్ధులు స్త్రీలను చిన్నచూపు చూడటం, వారిని లైంగికంగా వేధించటం (Sexual harassment) విచిత్రం కాదు. పని ప్రదేశాలలో, ఆఫీసులలో, పొలాలలో యజమానులుగాను, వారి తాబేదార్లుగా ఉంటున్న కొందరు పురుషులు అలా దుష్ప్రవర్తనకు పూనుకోవడం సంభవిస్తున్నది. స్త్రీల సమ్మతిలేకుండా వారి దేహాలను తాకడం, వారిని గురించి బూతుకూతలు కూయడం, వారికి చీకాకు కల్గించే మాటలు విసరడం, వారిని న్యూనత పరిచే విధంగా పాటలు పాడటం, వారిని ఉద్దేశించి ఈలలు వేయటం, వారిని పట్టి పీడించటం, వారి పొందును కోరడం, అందుకు సమ్మతించమని వారిని బెదిరెంచడం, చివరకు వారిపై అత్యాచారాలు చేయడం, మానభంగం చేయడం సమాజంలో తరచుగా జరుగుతున్నాయి. స్త్రీలను వేధించే యువకులను కొద్దిపాటి జరిమానాతో శిక్షించే కోర్టులు ఈ దుర్మార్గాన్ని పరోక్షంగా పోషిస్తున్నాయి. ఈ మధ్య రోడ్లప్రక్క "పేవుమెంట్లమీద, బస్సు స్టాపుల" వద్ద, కాలేజీ ఆవరణల ముందు ఇలా విద్యార్థినులను, యువతులను వేధించే (Eve Teasing) యువకుల సంఖ్య పెరుగుతున్నది. ఇది శోచనీయం. దీనిని అరికట్టటం పౌరుల బాధ్యత. స్త్రీలపట్ల వేధింపు, లైంగిక వేధింపు సామాజిక సమస్యలుగా రూపొందుతున్నాయి.

శాసనపరమైన చిక్కులు

మన దేశంలో ధర్మశాస్త్రాలు మతానుసారంగా ఉన్నాయి. హిందువులకు ముసల్మానులకు, క్రైస్తవులకు, పార్శీలకు ఇలా వేరువేరుగా ధర్మశాస్త్రాలు అమలులో ఉన్నాయి. కొన్ని మతాల శాసనాలు స్త్రీల శ్రేయస్సుకూ, స్త్రీల హోదాకు, వ్యక్తిత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయి. బహు భార్యాత్వాన్ని అంగీకరించి, తమ సంతానపు రక్షణ బాధ్యతను స్త్రీలకు నిరాకరించి, పురుషులకు విశేషాధికారాలను ప్రసాదిస్తుంది ఇస్లాం ధర్మశాస్త్రం. అలాగే విడాకులు పొందటాన్ని విపరీతంగా కష్టతరం చేసింది క్రైస్తవమత ధర్మశాసనం. ఇవి మచ్చుతునకలు మాత్రమే. ఎన్నో మంచి మార్పులకు లోనయిన హైందవ ధర్మశాస్త్రంకూడ సరిగా లేదు. మనస్సులు కలవని కారణాన విడాకులు పొందే సౌకర్యం లేదు. అంతేకాదు కారణం చెప్పకుండా

వివాహ రథం కుంటుపడిందనే అంశాన్ని రుజువు చేస్తే విడాకులు పొందే మార్గం లేదు. భార్యలూ, విడాకులివ్వబడిన స్త్రీలు తమ భర్తల వద్ద నుండి లేక తమ మాజీ భర్తలనుండి మనోవర్తిని క్రిమినల్ కోర్టులో పొందే సౌకర్యం ఇటీవల వరకూ సర్వులకూ – అన్ని మతాల వారికీ ఉంది. ఇటీవల విడాకులు పొందిన ముస్లిం స్త్రీలకు ఆ హక్కు నిరాకరింపబడింది.

ఒక పురుషుడు పరాయి స్త్రీని మానభంగం చేస్తే 10 సంవత్సరాల జైలుశిక్ష. కోర్టుద్వారా వేయపడిన భార్యపై – విడాకులు పొందకుండా – అత్యాచారం చేస్తే 2 సంవత్సరాలు జైలుశిక్ష. ఇంట్లో తనతోపాటు కాపురం చేస్తున్న భార్యను మానభంగం చేస్తే ఏ శిక్షాలేదు. అది నేరం కాదు.

భర్త మరొక స్త్రీతో లైంగిక సంబంధం పెట్టుకుంటే ఆ స్త్రీమీద భార్య నేరారోపణ చేయటానికి వీలులేదు. ఒక స్త్రీ పరాయి పురుషునితో వ్యభిచరిస్తే ఆమె భర్త ఆ పరపురుషునిపై క్రిమినలు కేసుపెట్టి అతనిని 3 సంవత్సరాల జైలుశిక్షకు పాత్రుణ్ణి చేయగలడు. ఇలాంటి సందర్భాలలో ఇరువురిని సమంగా నేరస్తులను చేసి కేసులు పెట్టమనటం లేదు. వారిరువురు నిందార్హులే అని గుర్తు చేస్తున్నాం. నిరసిస్తున్నాం నింద్యము వేరు, నేరం వేరు.

అన్యాయమైన శాసనాలవల్ల స్త్రీలకు కలిగే చిక్కులనుండి వారిని బయటపడవేయవలసి ఉంది. రెండు రకాలుగా అది జరగాలి. 1) శాసనాల మార్పుకు ప్రయత్నాలు 2) శాసనాల అమలులో స్త్రీలకు న్యాయస్థానాలలో సహాయం.

ఆర్థికపరమైన బాధలు

నిరుద్యోగం సమాజాన్ని వెంటాడుతున్నది. స్త్రీల విషయంగా కొన్ని వృత్తులలో స్త్రీలకు ప్రవేశం ఉండటంలేదు. లాపీమేస్త్రీలుగా, పంపులను పెట్టేవారుగా వడ్రంగులుగా, విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని అమర్చేవారుగా స్త్రీలులేరు. మోటారు సైకిళ్ళు, కార్లు బాగుచేసేవారుగా లేరు. ఇలా ఎన్నో వృత్తులను పేర్కొనవచ్చును.

పురుషుల వేతనాలలో, స్త్రీల వేతనాలలో తేడా వుంది. ఒకే పనిచేసే స్త్రీ పురుషులకు కట్టుబడి పరిశ్రమలో వేతనాలు వేరు వేరుగా వుంటున్నాయి.

సాంస్కృతికం :

స్త్రీలను గురించిన ఆలోచనలు పాతకాలపువి. అవి మార్పుకు లోనుకావాలి. వాటిని పురుషులు ప్రచారం చేసినంతకాలం స్త్రీలు ఆమోదించినంతకాలం స్త్రీలకు బాధలు తప్పవు. మచ్చుకు కొన్నింటిని ఉదహరిద్దాం.

1. నీవు ఇల్లాలుగా ఉండాలి
2. నేను కోరినప్పుడు నీవు తల్లివి కావాలి.
3. నీకేమీ తెలియదు
4. నేనే నీకు యజమానిని

5. నేను నీకన్నా అధికుడ్ని (ఎంత అప్రయోజకుడయిన పురుషుడయినా తన ప్రయోజకురాలయిన భార్యకన్నా గొప్పవాడన్నమాట)
6. నీ సంపాదన, నీ ఆదాయం, నీ సంపద అన్నింటిపైన నాదే సర్వాధికారం
7. నీ తను ధన మనః ప్రాణాలపై నాది ఆధిపత్యం

ఈ మాటలవల్ల, ఈ భావాల ప్రభావం పొందిన భర్తల ప్రవర్తనవల్ల స్త్రీలు మానసిక వ్యధ మాత్రమేకాక కష్టనష్టాలపాలు అవుతున్నారు. వారి వ్యక్తిత్వాలు చిదిమి వేయబడుతున్నాయి.

సలహా కావలసిన స్త్రీలు ఏం చెయ్యాలి ?

ఎవరికి వారు తమ బాధలను మననం చేసుకొంటూ ఊరికే కుమిలిపోవడము విజ్ఞుల లక్షణం కాదు. పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకోవడంలోనే మనిషి ప్రజ్ఞ ఉంది. ఒక్కర్తెకు ఏమీ ఆలోచన పాలుపోవనప్పుడు ఆమె ఇతరులను సలహా అడగాలి. పూర్వం అనుభజ్ఞులయిన పెద్దలుండేవారు. ఇపుడు సామాజికశాస్త్రజ్ఞులూ మానసిక శాస్త్రజ్ఞులూ, వైద్యశాస్త్ర ప్రవీణులూ, న్యాయశాస్త్ర పారంగతులూ, సంఘసేవా శాస్త్రాన్ని అధ్యయనం చేసినవారూ ఉన్నారు. సలహాలందివ్వటానికి తగు సహాయం చెయ్యటానికి అనేక స్వచ్ఛంద సంస్థలూ, వైవాహిక, కుటుంబ సలహా కేంద్రాలు ఉన్నాయి. వీటిని ఇబ్బందులలో ఉన్న స్త్రీలు సంప్రదించి సహాయ సహకారాలు పొందాలి.

కేంద్రాలు ఏం చేస్తాయి?

భార్యాభర్తల కలతలు, తగాదాలు వస్తే ఇరువురిని పిలిపించి వారి మధ్య రాజీ చేసి సఖ్యత నెలకొల్పుతాయి. వారిద్దరూ విడిపడాల్సి వస్తే ఆ సంబంధమైన ఏర్పాట్లను సూచిస్తాయి. వైద్య సలహాను, సహాయాన్ని అందిస్తాయి. న్యాయపరమైన సహాయం పొందటానికి మరో సంస్థవద్దకు పంపుతాయి. పోలీసుల సహాయం కోసం పంపుతాయి. ఆశ్రయం కోసం శరణాలయాలలో చేరుస్తాయి. వరకట్నం కోసం జరిగే వేధింపును విరోధిస్తాయి. వరకట్నాన్ని, సొమ్మును తిరిగి ఇప్పించటానికి ప్రయత్నిస్తాయి. ఉద్యోగావకాశాలకు సూచనలను ఇస్తాయి. కట్నరహిత వివాహాల సందర్భంగా సలహా సహాయాలు అందిస్తాయి.

చివరిమాట ;

స్వరాజ్యం రాకముందు స్త్రీల స్థితివేరు. ఈనాటి స్థితి వేరు. స్త్రీలకు సహాయము చేయాలనే తపన స్వచ్ఛంద సంస్థలకు, ప్రభుత్వాలకూ కలిగింది. అందుకు వారు సిద్ధంగా ఉన్నారు. కాకపోతే మనం ఆశించినంతగా సహాయ సహకారాలు అందకపోవచ్చు. ఏదయినా స్త్రీలు తమ జీవితాలపై రోత చెంది మరణాలకుపపాల్పడక అవివేకం. చచ్చి సాధించేదేమీ లేదు. చావకూడదు, ఇతరులచేత చంపబడకూడదు. ఇలా కృతనిశ్చయులయిన స్త్రీలను—బాధలకు వ్యధలకు గురిఅయిన స్త్రీలను—ఆదుకోవటం జాగృతి, చైతన్యం కల స్త్రీల విధి, సమాజపు బాధ్యత.

వైవాహిక, కుటుంబ సలహా ప్రయోజనాలు - ఉపయోగాలు

ఎం. వి. రామమూర్తి

వైవాహిక సలహా కేంద్రాలను గురించి కొందరికి విడ్డూరమయిన భావాలు ఉన్నాయి. పూర్వం ఇలాంటి కేంద్రాలు ఉన్నాయా, సలహా చెప్పటానికి స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయా, అయినా సలహా చెప్పటమే వృత్తిగా పెట్టుకున్నవారున్నారా ఆ వృత్తిలో ప్రావీణ్యత సంపాదించడానికి ప్రత్యేకంగా పాఠ్యప్రణాళికలు, కళాశాలలు ఉన్నాయా, ఇవన్నీ లేకపోయినా జీవితాలు అందులో దాంపత్య జీవితాలు సాఫీగా జరిగిపోలేదా అని ప్రశ్నిస్తున్నారు. ఆలోచించగల ప్రతివ్యక్తికి ప్రశ్నలు ఉదయిస్తాయి, అది సహజం. ఆ ఫలితమే ఈ రకపు ప్రశ్నలు. ఈ ప్రశ్నల వెనుక నున్న ఆలోచనా ధోరణిని అర్థం చేసుకోవడం కష్టంకాదు. పూర్వం ఇవన్నీ లేనిమాట వాస్తవమే. పూర్వము భార్యాభర్తలమధ్య ఒకరకపు శాంతి ఉన్న మాట వాస్తవం, దానిని కొందరు అవహేళనగా స్మశానశాంతి అనవచ్చు. ఏదయినా దానిని విశ్లేషణ చేయాలి. పూర్వం బహు పిన్నవయస్సులో బాలికలకు వివాహాలు, ఊహలు, ఆలోచనలు రాని ఈడులో వారికి పెళ్ళిళ్లు జరిగేవి. భర్త చెప్పినట్టు వినమని, అతని కోరికలనే తన కోరికలుగా భావించుకోవాలని, అతని మాట ఆజ్ఞగా పాలించాలని పెళ్ళి ఊసు రాకముందునుండి బాలికలకు బోధించేవారు. తల్లిదండ్రుల మాటలను ఆమె ఆదేశాలుగా స్వీకరించేది. ఇద్దరు వ్యక్తులలో ఒకరు తమ వ్యక్తిత్వాన్ని చంపుకొని రెండవవారికి ఛాయగా మాత్రమే జీవయాత్ర సాగించ నిశ్చయించుకుంటే తగాదా ఎలా వస్తుంది? కనుక శాంతి నెలకొని వుంటుంది ఆ దాంపత్యంలో.

ఈనాటి పరిస్థితి వేరు. 1. బాగా వయస్సు వచ్చిన తరువాత బాలికలకు పెళ్ళిళ్లు అవుతున్నాయి. 2. అప్పటికి బాలికలకు ఊహలు, ఆశలు, ఆశయాలు ఏర్పడతాయి. 3. వారికి ఇష్టాయిష్టాలు గట్టిపడతాయి. 4. కొన్ని జీవిత విధానాలు అలవాటు అవుతాయి. అలాగే యువకునికికూడా. కనుక వివాహమాడేనాటికి వారి వ్యక్తిత్వాలు రూపొందుతాయి. ఇలాంటి పరిస్థితిలో వారిద్దరిమధ్య సామరస్యయుత జీవితం కొనసాగాలంటే ఎన్నోస్థితిగతులు ఒనగూడాలి.

1. ఒకరిపై ఒకరికి గౌరవము. రెండవవారి గుణగణాలపై, శక్తిసామర్థ్యాలపై గౌరవం.

2. ఇరువురు ఒకరినొకరు ప్రేమించాలి, ప్రేమ అంటే ఏమిటో ఇరువురికి అవగతం కావాలి.

3. ఒకరు మరియొకరి మంచితనాన్నే గాక బలహీనతలను కూడా ప్రేమించ గలగాలి, అంటే సహించగలగాలి. అంటే ఇరువురికి సహనం, ఓర్మి సర్దుకుపోయే మనస్తత్వమూ ఉండాలి.

4. ఒకరు మరియొకరిని తమ సొత్తుగా భావించి యజమానిగా భావించరాదు.

ఇంకా ఎన్నో అంశాలున్నా ముఖ్యమయిన వాటిని పేర్కొనటం జరిగింది.

దాంపత్య జీవితంలో ఒడుదుడుకులు :

మొదట్లో అభిమానించుకొని, ప్రేమించి పెళ్ళాడిన భార్యాభర్తల మధ్య కూడా తగాదాలు తలెత్తడం చూస్తున్నాం. అలా కాక పెద్దలు, బంధువులు కుదిర్చిన వివాహాలలో కూడా కలతలు వస్తున్నాయి. ఈ కలతలను సకాలంలో త్రుంచి వేయకపోతే అవి పెరిగి పెద్దవయి వారిరువురిమధ్య పెద్ద అగాధాన్ని సృష్టించ గలవు. ఏక మొగమూ పెడముఖంగా ఉండటమో, వేరుగా జీవించడమో చివరకు విడాకులకు దారితీయడమో జరుగుతుంది.

ఈ పరిస్థితిని నిరోధించడమెలా?

ముస్ముందు కలతలను నిర్మూలించటం. అది చెప్పినంత తేలికగా జరిగే పనికాదు. కలతలు ఎందుకు వచ్చాయో, ఎందుకు వస్తున్నాయో తెలుసుకోగలిగితే గాని అది సాధ్యంకాదు. పైన ఉటంకించిన సూత్రాలకు భిన్నంగా దంపతులలో ఎవరు ప్రవర్తించినా అలాంటి శోచనీయ పరిస్థితి ఉత్పన్న మవుతుంది. ఎవరి పొరపాట్లను వారు గుర్తించగలగటం చాల కష్ట సాధ్యం. సహజంగా దంపతులు ఎవరి బంధుగులను వారు ముఖ్యంగా తల్లిదండ్రులను, అక్కచెల్లెళ్ళను, అన్నదమ్ములను మేనమామ మేనత్త లను సంప్రదిస్తారు. వీరందరు చేరి సామూహికంగాకాని, విడి విడిగాగాని దంపతులమధ్య జరిగిన తగాదాలను అభిప్రాయ బేధాలను చర్చకు తెస్తారు. ఈ చర్చలో ఈ బంధువుల ఆలోచనా విధానాలు, వ్యక్తిత్వాలు, అహంకారాలు పనిచేయనారంభిస్తాయి. దాంతో సమస్య మరీ క్లిష్టమవుతుంది. పరిష్కార మార్గం కనుపించదు. దంపతులమధ్య అంతకు మునుపులేని అంశాలు వారి సంబంధాలలో జొరబడుతాయి అవే ఈర్ష్యాద్వేషాలు. దాంతో దంపతుల మధ్య తగాదా చిలికి చిలికి గాలివాన అవుతుంది. ఇరువురికి జీవితంలో నిరాశా నిస్పృహలు ఏర్పడతాయి. అయితే ఈ పురుషాధిక్యత గల సమాజంలో స్త్రీ బేల అవుతుంది, జీవితం

మీద విసుగు, అసహ్యం పెంచుకుంటుంది. జీవితాన్ని ఎలా చాలిద్దామా యని మార్గాలు, అవకాశాలు అన్వేషణ చేస్తుంది. అందుకని యత్నాలు సాగిస్తుంది.

నిర్భాగ్యజీవితం గడిపే స్త్రీకి సలహాకేంద్రం ఏమి చేయలుగుతుంది?

ఇందాక చెప్పాము కదా కొందరు స్త్రీలు జీవితంపై రోశిపోతారు అని, అలాంటివారు సలహాకేంద్రానికి వస్తే వారికి ఏమి ఒనగూడుతుంది అనేది ప్రశ్న. సాధారణంగా అలాంటివారిలో వందకి పదిమంది మాత్రమే కేంద్రానికి వస్తారు. రాగానే సలహాదారు ఆమె బాధామయ చరిత్ర అంతా ఓపికగా, సహనంతో, సానుభూతితో వినటం తటస్తిస్తుంది. ఇంకా ప్రపంచంలో ఇంత సానుభూతి చూపే వారున్నారాయని వచ్చిన ఆమె విస్తుపోతుంది. సలహాదారు సరాసరి కేసులోకి పోకుండా, ప్రశ్నలు అడగకుండా జీవితంయొక్క విలువను గురించి, విశిష్టతను గురించి ముచ్చటిస్తుంది. ఈ మాటలు బాధితురాలయిన ఆ స్త్రీకి ఊరట కలిగించటమే కాక జీవితంపై ఆశలు రేకెత్తిస్తుంది. సమయం చూసి సలహాదారు ఆ స్త్రీ చేత "ప్రాణ త్యాగం చెయ్యను" అని వాగ్దానం చేయించుకుంటుంది. తరువాత మరొక సారి రమ్మని ఆమెను కోరుతుంది, ఆమె అంగీకరిస్తుంది. ఇది సలహాదారుకు ప్రథమ విజయం క్రింద లెక్క. ఎందుకంటే ఎంతో వ్యథతో కేంద్రానికి వచ్చిన స్త్రీ బ్రతుకుమీది తీపితో తిరిగి వెళుతుంది. ఇలా ఒక ఆత్మహత్య తప్పిపోతుంది. ఇది సలహాకోసం వచ్చిన స్త్రీకీ; సమాజానికీ ఇరువురికీ లాభం.

జీవితంమీద రోత ఏర్పరచుకొని, జీవితం చాలిద్దామనుకునే స్థితికి ఇంకా రాని స్త్రీ కూడా సలహాకేంద్రానికి రావడం కద్దు. అలాంటి ఆమెకు ఏమి ప్రయోజనం సిద్ధిస్తుంది అనేది ప్రశ్నగా ఉదయించవచ్చును. సలహాదారు ప్రత్యేకతను గురించి ఈ సందర్భంలో కొంత వివరించడం అవసరం. సలహాదారుకు సామాన్యముగా ఈ లక్షణాలు ఉంటాయి.

1. ప్రపంచజ్ఞానం
2. దాంపత్య సంబంధాల వెలుగు నీడల పరిజ్ఞానం
3. మానవ విలువలపై గౌరవం, అభిమానం
4. స్త్రీ పురుష సంబంధంగా సెక్సుజ్ఞానం
5. మానసిక శాస్త్ర పరిచయం
6. సామాజిక శాస్త్ర పరిచయం
7. దాంపత్య సంబంధాలపై ప్రభావం చూపే వ్యాధులు, వాటి వృద్ధి

క్షయాలు, నివారణోపాయాలు ఇలా వీటిని గురించిన వైద్యశాస్త్ర పాండిత్యం

8. తోటి మానవులపై, ముఖ్యంగా చెప్పాలంటే పీడిత తాడిత జనావళిపై స్పష్టంగా చెప్పాలంటే...స్త్రీజాతిపై సానుభూతి కరుణ
9. ఆవేశకావేషాలకు వీలయినంతవరకు అతీతంగా వుండటం.
10. నిష్పక్షపాత దృష్టి

ఒకే సలహాదారులో ఈలక్షణాలుఅన్నీలేకపోవచ్చును. అప్పుడుఅనేకమంది సలహాదారులుఅవశ్యకం కావచ్చును. కాని ప్రతి సలహాదారుకు 1,2,3,8,9,10 లక్షణాలు ఉండాలి. సామాజిక, మానసిక, వైద్య, లైంగిక శాస్త్రాల పరిజ్ఞానం ఒక్క వ్యక్తికే ఉండకపోవచ్చును. అపుడు నలుగురు సలహాదారులు కేసును పరిశీలించి తగుసలహాను ఇవ్వగలరు.

ఈ సలహావల్ల సలహాకోసం వచ్చిన వ్యక్తికి విషయం తెలుస్తుంది. దాని విస్తరణ ఎలా వుంటుంది? పరిశీలిస్తే ఈ అంశాలు వెలుగులోకి వస్తాయి.

1. తగాదాలో తన పాత్ర విశ్లేషణ
2. తన తప్పులు ఒప్పులు తెలుస్తాయి. దీనినే ఆత్మ సాక్షాత్కారమన్నా తప్పులేదు.
3. తన జీవిత భాగస్వామికిగల సుగుణాల జాబితా
4. తన భర్త లేక భార్యయొక్క దుర్గుణాలు, లోపాలు, బలహీనతలు వీటి పట్టిక.
5. తగాదాలకు ఎవరు ఎంతవరను కారణభూతులు?
6. తగాదాలను పరిసమాప్తం చేయగల సామర్థ్యత ఇరువురికి ఉన్నదా? లేక ఏ ఒక్కరికయినా వున్నదా? ఎవరికి?
7. వైవాహిక సంబంధాన్ని లేక దాంపత్య సంబంధాన్ని కొనసాగించాలనే భావం ఇరువురిలో గట్టిగా ఉందా? ఉంటే ఏమేరకు?
8. దంపతులకు సెక్సు జ్ఞానం లేమి వారి జీవితాలను ఇబ్బందుల పాలు చేసిందా?
9. దంపతులు ఇరువురుగాని, లేక అందులో ఒకరుగాని ఏదైన మానసిక బలహీనతకు, రుగ్మతులకు, బలవత్తర భావాలకు, అసంకల్పిత విధి నిషేధ స్వభావాలకు లోనవుతున్నారా?

10. దంపతుల జీవిత విధానాలలో ఏమైన మార్పులు అవసరమా?
11. ఇద్దరికీగాని, లేక ఒక్కరికి గాని వైద్య సహాయం అవసరమా?
12. దాంపత్య సంబంధాన్ని మెరుగు పర్చుకునే కృషి చేయటానికి ఆవశ్యకమైన ఓపిక, ఓర్మి, సహనం, పట్టుదల ఇరువురికి కొంతగాను, ఒక్కరి మరింత ఎక్కువగాను ఉన్నదా?

పై చెప్పిన విషయ గ్రహణం దంపతులు తమంత తాముగా చేయలేదు. నిష్పక్షపాతంగా, వస్తునిష్టతో సమస్యను పరిశీలించి సలహా యివ్వగల వ్యక్తి, లేక వ్యక్తుల జోక్యం వల్లనే అది సాధ్యమవుతుంది.

పరిష్కార మార్గాలు

సమస్య విశ్లేషణ జరిగిన తరువాత, దంపతులకు లేక సలహాకోసం వచ్చిన ఒక వ్యక్తికి విషయం అవగాహన అయిన తర్వాత పరిస్థితిని బాగు చేయటానికి కృషి ప్రారంభించటం జరుగుతుంది. కృషికి ముందు పరిష్కార మార్గాలను ఎంపిక చేయటం తప్పనిసరి.

పరిష్కార మార్గాలు బాధిత వ్యక్తికి తోస్తాయి. లేక సలహాదాతు చేత సూచింపబడ్తాయి. బాధిత వ్యక్తి లేక దంపతులు వాటిని అనుసరిస్తే వారి దాంపత్య సంబంధంలో ఆప్యాయత, అనురాగం, స్థిరత్వం, బద్ధత, నమ్మకం, విశ్వాసం పునఃప్రవేశం చేస్తాయి.

వైద్యం చేయించుకుంటే పరిస్థితి బాగుపడవచ్చును. ఉదాహరణకు తమకు సంతానం కలుగలేదనే బాధ దంపతులు ఇరువురికి లేక అందులో ఒకరికి మిక్కుటంగా ఉండవచుచ్చును. అందులో ఇరువురుగాని, ఒక్కరుగాని పరీక్ష చేయించుకుంటే ఒకరి సామర్థ్యంపై మరొకరికి అపనమ్మకం పీగిపోతుంది. కాకపోతే స్త్రీకి ఏదయినా ఆపరేషను వల్ల ప్రయోజనం సిద్ధించవచ్చును. పురుషునికి మధుమేహం లాంటి వ్యాధుల ఉధృతం నుండి విముక్తి కలుగవచ్చును. లేక సుఖవ్యాధులకు వైద్యం ద్వారా ఆరోగ్యాన్ని తిరిగి పొందవచ్చును. ఇలా ఎన్నో అవకాశాలు స్ఫురిస్తాయి; లాభం చేకూరుస్తాయి.

సెక్సు జ్ఞానంలేక అమాయకతవల్ల ఇరువురుగాని, అందులో ఒకరుగాని ఇబ్బందులకు గురి అవుతుంటే ఆ పరిజ్ఞానం ఉన్న సెక్సు సలహాదారు సూచన ప్రకారం సంచరిస్తే ఆ ఇబ్బందులు తొలగిపోతాయి. దంపతులు సుఖమైన సంసారాన్ని చేయగల్గుతారు.

సామాజిక సంబంధమైన చిక్కులు కొన్ని ఉంటాయి. సమిష్టి కుటుంబం వల్ల వచ్చే తగాదాలు దీని క్రిందకు వస్తాయి. అత్తాకోడళ్ళ తగాదాలు, ఆడబిడ్డల ఆరళ్ళు, తోడికోడళ్ళ మధ్య కలతలు, మామగారి నిరంకుశత్వం, ఇవి కుటుంబ వాతావరణాన్ని కలుషితం చేస్తాయి. వీటి ఉధృతాన్ని భరించలేని భార్య భర్తతో మొరపెట్టుకుంటే దానిని "నస"గా భర్త పరిగణించడం కద్దు. మొదట్లో భార్య ఫిర్యాదులను పెడచెవిన పెట్టిన భర్త, విసుగు పెంచుకొని ఆమెనే నిందించ ప్రారంభిస్తాడు. దాంతో భార్యా భర్తల మధ్యసదవగాహన లోపిస్తుంది.

ఒకరికి మరొకరికిపై నిర్లక్ష్యభావం పెరుగుతుంది. ప్రేమ సన్నగిల్లనారంభిస్తుంది. ఈ స్థితికి పరిష్కారమార్గం లేకపోలేదు. వేరువేరుగా కాపురాలు పెట్టుకోవడం. ఇది కష్టదాయకం కావచ్చు. ధనరూపంగా నష్టదాయకం కావచ్చు. అయినా గత్యంతరం లేదు. లేక ఆస్తి విషయికమైన తగాదా అయితే ఆస్తుల పంపిణీ లేక అత్తమామలు, భార్యాభర్తలు వేరువేరు పట్టణాలలో గ్రామాల్లో కాపురం ఇలా ఎన్నో మార్గాలు.

కొందరు పిల్లను అత్తవారింటికి పంపి అస్తమానమూ భార్యాభర్తల విషయాలలో విపరీతంగా జోక్యం కలుగచేసుకుంటారు. వారు వండుకునే కూరలు, చూచే సినిమాలు, వేసుకునే దుస్తులు, వెచ్చించవలసిన పైకం, ఆదా చేసే మార్గాలు అన్నింటిమీద వీరే అజమాయిషీ చేయప్రయత్నిస్తారు. దాంతో అల్లునికి అత్తమామలపై ద్వేషం పుడుతుంది. వారింటికి "నేను రాను" అంటాడు. అది భార్య మనోవ్యధకు కారణమవుతుంది. ఇది వారి మధ్య కొట్లాటకు దారి తీస్తుంది. తమ సంబంధాలను తాము సరిచేసుకోవటానికి భార్యాభర్తలకు అవకాశం ఇవ్వాలి. పిల్ల తల్లిదండ్రులు జోక్యాన్ని నిషేధించటం ద్వారా పరిస్థితిని మెరుగుపరచవచ్చు. అలాగే కొన్ని సందర్భాలలో భార్యాభర్తలు విడిగా కాపురముంటున్నా పిల్లవాడి తల్లిదండ్రుల జోక్యం విపరీత స్థాయిలో ఉంటుంది. అది కోడలును బాధిస్తుంది. తన ఇంటికి తానే యజమానురాలుగా ఉండాలని ఆమె అభిలషిస్తుంది. ఆ ఆశ నిరాశ అవుతుంటే ఆమె సహించలేదు. వారి జోక్యం ఆపించమని భర్తను ప్రోత్సహిస్తుంది. అతడు అంగీకరించడు లేక పట్టించుకోడు. తద్వారా భార్యకు చికాకు, కోపం పెరిగి నరాల బలహీనత ఏర్పడుతుంది. భార్యాభర్తల సంబంధాలు కలుషితమవుతాయి. ఇక్కడ పిల్లవాని తల్లిదండ్రుల జోక్యాన్ని నిరసించి, లేకుండా చేయవలసి ఉంటుంది. 30సం॥ వచ్చి కాపురం చేస్తున్న యువతీ యువకులను వాళ్ళ

తల్లిదండ్రులు వారిని బాలబాలికలవలె పరిగణించి వారికి ఇంకా అనుక్షణం విద్యాబుద్ధులు నేర్పాలని ప్రయత్నించటం అవ్యక్తపు పని.

ఇన్ని కారణాలవల్ల అంటే సామాజిక, వైద్య విషయిక లైంగిక అజ్ఞాన సంబంధంగా వచ్చిన ఇబ్బందులను తేలికగా తొలగించవచ్చును. కాని మానసిక శాస్త్ర సంబంధమైన రుగ్మతలు, అసంకల్పిత చర్యలు, బలవంతపు భావాలు, అసహజ వాంఛలు దంపతులలో ఇరువురికిగాని ఏ ఒక్కరికిగాని ఉంటే వీటిని వదిలించటం చాల కష్టం. దంపతులు ఇరువురు, కేసునుబట్టి ఏ ఒకరో ప్రత్యేక కృషి చేస్తే కాని సాధ్యం కాదు. అంతేగాక కొన్ని సందర్భాలలో మానసిక వైద్యునిచేత వ్యాధినివారణ చేయించవలసి ఉంటుంది. శరీరంలో ఏ అవయవానికైనా జబ్బుచేస్తే నయం చేయించుకుంటారు. మెదడుకు ఘాత కలిగితే, మనస్సుకు వికారం సంభవిస్తే జాడ్యాన్ని చెప్పుకోవటానికైనా వెనుతీస్తారు. దానిని పిచ్చి అంటారేమోనని భయం "పిచ్చి" అనేది ఒక రకం కాదు. 140 రకాల మానసిక జాడ్యాలు ఉన్నాయి. చాలావరకు వైద్యంవల్ల నయమవుతాయి. ఈ సంబంధంగా సిగ్గుపడవలసినదేది లేదు. జీవిత భాగస్వామి సహకారం ఉంటే మానసిక రుగ్మతలు చాల వరకు నయం చేయవచ్చును.

కొన్ని మానసిక వైఖరులు దంపతులలో తిష్టవేసుకుంటాయి. వాటిని గుర్తించడం ఒక ఎత్తు. విడదాడటం మరొక ఎత్తు. భార్యాభర్తల సంబంధాన్ని కలుషితం చేసే అంశాలలో ఒకటి వారిలో ఒకరికిగాని ఇరువురికిగాని తమ తల్లిదండ్రుల యెడ వైఖరి. భార్య తన తండ్రిని అభిమానిస్తుంది, మెచ్చుకుంటుంది. గౌరవిస్తుంది. వ్యక్తిని పోలిన మరోవ్యక్తి ఉండడు కదా! ఆమె తన భర్తను తన తండ్రితో పోల్చుకొని తన భర్తను తక్కువవానిగా అంచనా వేసుకుంటుంది. అతడు ఏమి చేసినా తప్పు పట్టుంది. అలాగే భర్తకూడా. చిన్నప్పుడు తనకు విద్యాబుద్ధులు నేర్పించిన తల్లిమీద అవసరమైతే శిక్షించిన తల్లిమీద ఆ కుటుంబంలోని భర్త ఎనలేని అభిమానాన్ని, భయభక్తులను పెంచుకుంటాడు. తన భార్య ఏ పని చేసినా దానిని తన తల్లి చర్యతో పోలుస్తాడు. భార్య తన తల్లితో తూగలేదని నిర్ణయించుకుంటాడు. ఆమెను నిందిస్తాడు, అపహాస్యం చేస్తాడు, చివరకు అవమానిస్తాడు.

అలా ఇరువురూ తమ జీవితాలను దుఃఖభాజనం చేసుకుంటారు. వయస్సు వచ్చినా తమ చిన్ననాటి అనుభవాల జ్ఞాపకాల మూటను నెత్తిన వేసుకొని మోస్తూ తత్ఫలితంగా అసంతృప్తికి లోనవుతూ ఒకరిపై నొకరు విసుక్కుంటూ, మాటలు విసురుకుంటూ, తిట్టుకుంటూ చివరకు కొట్లాటకు దిగుతున్నారు. ఈ బాధనుండి

వారు బయటపడాలంటే సలహాదారు సహాయంతో తమ లోపాలను గుర్తెరిగి వాటిని అధిగమించాలి. ఈ క్రమంలో సలహాదారు విశేష ప్రాధాన్యతగల పాత్రను నిర్వహించగలడు లేక నిర్వహించగలదు.

దాంపత్య జీవిత సంబంధాల ఎరుక

వివాహం కాగానే దాంపత్య జీవితం దానంతటదే సుగమమవుతుందని సాధారణంగా చాలామంది భావిస్తారు. ఇది నిజం కాదు. వివాహం కాగానే భార్యా భర్తలకు ఒక వ్యక్తిత్వం ఏర్పడదు. అంతకు క్రితం వారిరువురు ఇద్దరు వ్యక్తులు. వారిరువురికి చెరియొక మనస్సు ఉంటున్నది. "ఇద్దరికీ ఒకేమాట, ఒకే బాట" కావాలనడం అన్యాయం. అది అసహజం, అక్రమం. అయితే ప్రేమ అనేది వారిరువురి మనస్సులను బంధించే సూత్రం. ఈ అంశాన్ని గమనించి వారిరువురు తమ సంబంధం సామరస్యపూర్వకమయ్యేలా కృషి చెయ్యాలి. నిరంతర కృషివల్ల ప్రేమ వృద్ధి అవుతుంది. జీవితం సుఖమయం అవుతుంది. ఈ అంశాన్ని సరియైన సలహాదారు ఎరుక పరచటం సంభవిస్తుంది.

దాంపత్య సంబంధాలలో ముఖ్యమయినది దంపతీ వ్యవస్థమీద దంపతులకు కల అంకిత భావం. భార్యాభర్తలలో ఒకరికి – సాధారణంగా పురుషులకు—ఏక పత్నీత్వ ఏకపతిత్వ వ్యవస్థపై అంకితభావం లేకపోతే వారి సంబంధాలను కలుషితం చేసే మూడో వ్యక్తి ప్రవేశించడం జరుగుతుంది. పురుషులు వ్యభిచార సంబంధంలోకి దిగటం, భార్యను వేధించటం, తిట్టటం, కొట్టటం, బాధించటం జరుగుతుంది. అంతటితో ఆగక తన ప్రియురాలితో ఒకే ఇంటిలో కాపురం ఉండమని తన భార్యను బలవంతం చేయటం కూడా చూస్తున్నాం. ఇది ఎందుకు జరుగుతున్నది. కారణాలు ఇలా ఉంటాయి :—

1. ఇది పురుషాధిక్య సమాజం
2. ద్వంద్వనీతి చలామణీ అయ్యే సమాజం పురుషులకు ఒక నీతి, స్త్రీలకు మరో నీతి.
3. స్త్రీలు కూడా పురుషుని స్వైర విహారాన్ని, వ్యభిచారాన్ని నిందించి ఖండించని సామాజికస్థితి.
4. ఆధునికత, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం ఈ భావాలను గురించిన పరిజ్ఞానం ప్రజలకు లేకపోవటం.
5. అక్రమసంబంధాల వల్ల స్త్రీకి కలిగే నష్టంకన్నా పురుషునికి సంభవించే ఇబ్బంది బహు స్వల్పంగా ఉండటం

6. కేవలం ఇల్లాలుగా మాత్రమే బ్రతుకుతున్న భార్యకు బ్రతుకుతెరువు సాగకపోయినా వ్యభిచారి భర్తనువిడనాడితే పరువుపోతుందనే భావజాలం.

భారతదేశపు కుటుంబాలలో, వెలిచపి మరిగిన పురుషుల సంఖ్య మింద గాడితో సంబంధం పెట్టుకున్న స్త్రీల సంఖ్య అత్యధికం. ఈ అంశంలో పురుషులే అవినీతిపరులు, నింద్యులు.

తను వ్యభిచరిస్తూ, చీకటి తప్పుచేసిన తన భార్యను నరికి పారేసే పురుషులున్నారు ఈ దేశంలో.

పురుషాధిక్య సమాజపు విలువలను విడనాడితేగాని ఈ పరిస్థితి అంతం కాదు. దంపతీ వ్యవస్థపై భార్యాభర్తలిరువురికి గౌరవం ఏర్పడదు. ఈ విలువలను గౌరవించమని ప్రబోధం చేయడం సలహాదారు కర్తవ్యం. అతని ప్రబోధం వలన బాధిత స్త్రీజాతిలో జాగృతి, చైతన్యం వెల్లివిరుస్తాయి.

పురుషులలో మద్యపానం

కారణాంతరాలవల్ల మద్యపానాన్ని అలవాటు చేసుకున్న భర్తలు ఇళ్లు గుల్లచేస్తున్నారు. తమ ఒళ్ళు గుల్ల చేసుకుంటున్నారు. ఇంట్లో భార్య తిన్నా తినకపోయినా తనకు చిరుతిండి సారా ఉండాలని పట్టుబట్టి సాగించుకునే భర్తల సంఖ్య పెరుగుతున్నది. అంతటితో ఊరుకోక పెళ్ళాలను క్రూరంగా కొట్టటం; దారుణంగా హింసించటం పరిపాటయింది. ఇతరత్రా ఏ దుర్గుణాలు లేకపోయినా ఈ ఒక్కటి చాలు దాంపత్య సంబంధాన్ని మలినం చేయటానికి. దీనికి పరిష్కార మార్గాలు లేవా? ఉన్నవి. అతడు సహకరిస్తే అనేక మార్గాలు వున్నవి- కొన్ని ఔషధాలు వాడితే అలవాటు పోతుందంటారు. ఆ ప్రక్రియ సాగించే వైద్య సంస్థల సంఖ్య బహుస్వల్పంగా ఉంది. అతనికి నచ్చచెప్పడం రెండవ పద్ధతి, గుండెకు దెబ్బ అని, కాలేయం వ్యాధిగ్రస్త మవుతుందనీ నిజం చెప్పి అతనిని భయపెట్టటం. అలాకాక అతనిని సమ్మోహ నిద్రలోకి (Hypnotise చేసి) పంపి అతనికి అసహ్యమైన దాంతో మద్యాన్ని పోల్చి చెప్తే కనీసం ఏడాదివరకు అతడు మద్యపానం చేయడు. త్రాగదలుచుకున్నప్పుడు తనకు అసహ్యమని తోచే వస్తువు జ్ఞాపకం వచ్చి సారాసీసాను నెట్టి వేస్తాడు. ఇంతకూ అతడు సహకరిస్తేనే "హిప్నటిజం" సాధ్యం. ఈ విషయాలను ప్రజ్ఞకల సలహాదారు దంపతులకు తెలియజెప్పగలడు. అంతేకాదు అతని బంధువులచేత ఛీ అనిపించమని భార్యకు నచ్చచెప్పగలడు. త్రాగి, తూలి, కాష్ఠ

కాన్ని బదాబదలు చేసుకునే వానిని సమాజం బహిష్కరించే స్థితి రావాలని దారు భార్యను హితబోధ చేస్తే ఆమె పూనిక వహించి ఆ కృషికి పూనుకో

సర్దుబాటు

భార్యాభర్తల మధ్య తగాదా వస్తే భార్యను సర్దుకొని పొమ్మంటారు. జీవితం సర్దుబాటుతో మొదలవుతుంది. సహనం ఆమె సొమ్మని అభినం ఆమెను బానిస స్థితికి తెచ్చింది సమాజం.

నిజానికి దాంపత్యంలో సర్దుబాటు మనస్తత్వం భార్యాభర్తలిద్దరికి అవస ఈ సర్దుబాటు ఎలా జరగాలి అనే అంశాన్ని సలహాదారు వివరిస్తాడు.

కలతలకు మామూలు కారణాలు

1. కోపం
2. అసూయ
3. అవతల వ్యక్తిని అంటే జీవిత భాగస్వామిని స్వంతం చేసుకోవటం
4. మాటలద్వారా జీవిత భాగస్వామిని బాధించటం
5. చేతలద్వారా ఆమెను/అతనిని వేధించటం
6. మౌనం వహించటం
7. ప్రతి దానికీ వాదనకు దిగడం
8. జీవిత భాగస్వామి మీది కోపంతో తాను వేరే ఇతర కార్యక్రమాల మునిగితేలటం.

సలహా కేంద్రానికి వచ్చిన వ్యక్తి స్త్రీగాని, పురుషుడుగాని అన్ని విషయా వివరించి చెప్తే సలహాదారు తన ప్రత్యేక శాస్త్రజ్ఞానాన్ని, అనుభవాన్ని, ప్రపం జ్ఞానాన్ని వినియోగించి అసలు తగాదాకు కారణభూతమైన అంశాన్ని వెలికితీ దంపతులకుగాని ఒకరికిగాని తెలియజేయటం జరుగుతుంది.

కోపం అనే అంశాన్ని తీసుకుందాం. కోపం మనిషియొక్క వైఖరికి లక్షణ అంతేకాని అది అసలు కారణంకాదు. కోపానికి లోను అయిన వ్యక్తి స్త్రీ అయిన పురుషుడయినా తన జీవిత భాగస్వామిపై గల భావంవల్ల అలా ప్రవర్తించట సంభవిస్తుంది. అవి ఇలా ఉంటాయి.

1. ఆమె తన తల్లితో సరితూగదు / అతడు తన తండ్రితో సరితూగడు.
2. అతడు తనను న్యూనతగా చూస్తున్నాడు / ఆమె తనను చిన్న చూపు చూస్తున్నది.

3. అతడు | ఆమె తనను వ్యక్తిగా గుర్తించటంలేదు.

4. అతడు | ఆమె తనను లైంగికంగా తృప్తిపరచటం లేదు.

5. అతడు | ఆమె తనను వాడుకుంటున్నారు.

6. అతనిలో | ఆమెలో తను సహించలేని లోపాలున్నాయి.

ఇలా ఎన్నో కారణాలు, సలహాలవల్ల వీటిని గుర్తించటం, రూపు మాపటం తేలిక

అసూయ

కించిత్తు అసూయ ప్రేమకు చిహ్నం. అది విపరీతమయితే దుఃఖభాజనం.

స్వంతం చేసుకోవటం

భార్యాభర్తలు ఇరువురు వ్యక్తులు అని అన్నాం. వారికి సంబంధంలేని విషయాలలో ఇరువురికి కొంత స్వేచ్ఛ ఉండాలి. భారతదేశపు స్త్రీలకు స్వేచ్ఛ బహు స్వల్పం కనుక ఉదాహరణకు పురుషుని తీసుకుందాం. అతడు తన భార్యయెడ భర్తగా, తల్లిదండ్రులకు కుమారుడుగా, స్నేహితులకు స్నేహితుడుగా, క్రీడా సంఘంలో క్రీడాకారుడుగా, క్లబ్బులో మెంబరుగా, ఉద్యోగసంబంధమైన సంఘంలో సభ్యుడుగా, తన పిల్లలకు తండ్రిగా, తన మనుమలకు తాతగా ఇలా ఎన్నో సంబంధాలలో జీవితం సాగిస్తుంటాడు. ఒక్క సంబంధమే అన్ని సంబంధాలను శాసించాలంటే కుదరదు. అలాగే తన భర్త అన్ని విషయాలలోనూ తన మాటే వినాలంటే పొసగదు. అతనికి, తన సంబంధంలోని ఆప్యాయతకు అనురాగానికి భంగం లేకుండా, ఇతర సంబంధాలలో కొన్ని బాధ్యతలు ఉండవచ్చును. వాటిని వదులుకోమని, లేక తన ఇష్టం వచ్చినట్లు వాటిని నిర్వర్తించమని అతని బలవంతం చేయటం అతనిని బానిసను చేయటం అవుతుంది. ప్రతి వ్యక్తికీ పరిమిత స్వేచ్ఛ అవసరం. తన స్వంతం అంటూ స్వేచ్ఛ (PRIVATE SPACE) ఉండాలి. ఈ అంశాన్ని గుర్తించరు చాలమంది భార్యలు. ప్రతిదానికీ అతని నెత్తిన ఎక్కి శాసించ ప్రయత్నిస్తారు. అది మంచి పద్ధతికాదు. దానిని పురుషుడు నిరసిస్తాడు. ఇదే పరిస్థితి సంభవిస్తే స్త్రీ పురుషుని వైఖరిని నిరసిస్తుంది. అంటే దాంపత్యంలో ఒకరు మరియొకరిని పూర్తిగా స్వంతం చేసుకోవటం సాధ్యపడదు. సాధ్యమయినా మంచిది కాదు. వాంఛనీయం కాదు. పైగా ప్రమాదకరం. అలాచేస్తే ఆ దాంపత్యం ఎక్కువకాలం సాగదు. **ఈ అంశాన్ని మనోశాస్త్ర విశ్లేషణ చేయగల సలహాదారు గుర్తించగలరు.**

వ్యక్తిగా గుర్తించక పోవటం

ఈ వైఖరి దాంపత్యంలో అనేక అనర్థాలకు కారణభూతమవుతుంది. అవతలి వ్యక్తిని మనిషిగా గుర్తించకపోతే అవతలి వ్యక్తి కసిమీద మృగంగా సంచరించే ప్రమాదముంది. "నీవు నన్ను మనిషిగా చూడటం లేదు కదా; నేను జంతువుతో సమానమేగా; కనుక నేను జంతువులాగా ప్రవర్తిస్తాను" అని అతడు / ఆమె ప్రవర్తిస్తే ఆ కాపురంలో ప్రేమానురాగాలు ఎక్కడ వుంటాయి? ఇలా వివరించి విశదంగా చెప్పగల వ్యక్తి సలహాదారు.

లైంగికతలో వైషమ్యం

దంపతుల మధ్య లైంగిక విషయాలలో సామరస్యం లేకపోతే సంబంధం చిక్కులకు లోనవుతుంది. జంతువుల మధ్య సెక్సు వాసనా ప్రేరితం. మనిషిలో ఆలోచనాశక్తి,బుద్ధి వగయిరాలు పని చేస్తున్నాయి. మనిషిలో హేతుత్వం(**Reason**) భాసిల్లుతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే సెక్సు భావన మెదడులో పుడ్తుంది. ఇంద్రియాలద్వారా అనుభూతి పొందుతుంది. సెక్సు అనుభవంలో అనేక దశలుంటాయి. వీటిని విస్మరించినా చిక్కే. వీటిని తీవ్రతరం చేసినా బాధే. కనుక శారీరక మానసిక శాస్త్ర పరిజ్ఞానం కొంతగా కొంత దంపతులకు అవసరం.

వాడుకోవటం (Exploitation)

దాంపత్య సంబంధంలో పురుషుడూ స్త్రీ ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉంటారు. ఒకరికొకరు సహచరులుగా, స్నేహితులుగా, ప్రేయసీ ప్రియులుగా, భార్యాభర్తలుగా ఉంటారు. ప్రేమలో అవతల మనిషిపై శ్రద్ధ, జీవితాన్ని అనుభవాన్ని పంచుకోవాలనే తహతహ, ఒకరికోసం మరొకరు త్యాగం అన్నీ ఉన్నాయి. అయితే ఇవన్నీ ఇష్టంమీద చేసేపనులు. అవతల వ్యక్తి తనని పనిముట్టులాగా, సాధనంలాగా వాడుకుంటున్నది లేక వాడుకుంటున్నాడు అనే భావం ఒక వ్యక్తికి వస్తే మొదటి వ్యక్తికి రెండవ వ్యక్తిపై వైముఖ్యత ఏర్పడుతున్నది. అంటే మొదటి వ్యక్తి రెండవ వ్యక్తికోసం ఇష్టపూర్వకంగా త్యాగం చెయ్యటం చాల కష్టమవుతుంది. ఈ భావం ఆవిర్భవించరాదు. ఈ భావం ఉదయిస్తే దాంపత్య సంబంధం సడలిపోతుంది.

లోపాలు

లోపాలు లేని వ్యక్తి ఉండటానికి అవకాశంలేదు. సంపూర్ణ మానవుడు లేక సంపూర్ణ మానవి లేరని చెప్పడం అతిశయోక్తికాదు. అయితే ఈ లోపాలు ఎలాం

టివి? వాటి స్వభావమెట్టిది? ఏ స్థాయిలో అవి ప్రదర్శితమవుతున్నాయి? వాటిని నివారించగలమా? వాటి బలాన్ని నిరోధించగలమా? ఈ ప్రశ్నలకు సమాధానాల మీద ఆ దాంపత్యపు మనుగడ యొక్క స్థిరత్వం ఆధారపడుతుంది. మనిషిని మనిషి అనేక రకాలుగా దుర్మార్గంగా వాడుకోవచ్చును (Exploitation). అది అనేక రంగాలలో ప్రదర్శితం కావచ్చును. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కౌటుంబిక సాంస్కృతిక, తాత్విక రంగాలన్నీ ఆ దుష్టభావనకు కార్యక్షేత్రాలే. కుటుంబ రంగంలో ఈ మౌలిక సూత్రాన్ని వెలికి తీయగల సత్తా కుటుంబ సలహాదారుకు మాత్రమే ఉంది.

దాంపత్య సంబంధాలను ఎలా బాగుచేసుకోవాలి?

దాంపత్య సంబంధాలు ఎలా చెడిపోకుండా జాగ్రత్తపడాలో, ఏ ఏ అంశాలను గుర్తించి వాటిని దాంపత్య సంబంధంలోకి చొరనీయకుండా ఏమి చేయాలో, ఎలా ప్రవర్తించాలో తెలియజెప్పిన తరువాత ప్రయోజనాత్మకంగా కుటుంబ బంధాన్ని ఎలా గట్టి చేసుకోవాలో వ్యక్తీకరించడం సలహాదారు కర్తవ్యం. దంపతులలో ఒకరు మరియొకరియెడ ఎలా సంచరించాలో ఎరుక పర్చటానికి సలహాదారు పూనుకోవటం ముదావహం. ఆ కర్తవ్యబోధ ఇలా ఉంటుంది:-

1. జీవిత భాగస్వామి తనకు ఇష్టంలేకపోయినా నీకోసం ఏపని అయినా చేస్తే వెంటనే నీ కృతజ్ఞతను సంతోషాన్ని వెల్లడించు. అది అతని/ఆమె ప్రేమకు చిహ్నంగా పరిగణించాలి.(Appreciate)

2. జీవితభాగస్వామిని గురించి సంతోషంగా, గర్వంగా భావించు. అతడు/ఆమె నీకుగాను అంటే నీకొరకు చేసిన పనిని గుర్తించటంకాక అవతలివ్యక్తిని గుర్తించటం, అతడు/ఆమె చేసే పనితీరును ప్రశంసించటం(Admire)అన్నమాట.

3. నీవు చాల అందంగా వున్నావు. నీవు తెలివికలవాడివి, తెలివిగలదానివి. నీవు చాల సామర్థ్యంకల వ్యక్తివి. ఇలాంటి మాటలు జీవితభాగస్వామిని గురించి అనడం అతనిని పొగడటం(Praise) క్రింద లెక్క.

4. జీతతభాగస్వామి యెడ అనురాగం (Affection) ప్రదర్శించు. చేతల ద్వారా అభిమానాన్ని చూపటం మంచిది.

5. ప్రేమను తెలిపే మాటలను ఉచ్చరించటం (Loving Endearments). వీటివల్ల అనురాగబంధం రోజురోజుకూ స్థిరత్వం పొందుతుంది.

స్త్రీలకు హెచ్చరిక

వైవాహిక సలహామీద, కుటుంబసలహాను గురించి ఆంగ్లభాషలో విశేష సారస్వతం వుంది. అలాంటి పుస్తకాలు తెలుగు పాఠకులకు అందుబాటులో లేవు. పాశ్చాత్యదేశాల పరిస్థితులు వేరు, మనదేశ పరిస్థితులు వేరు. కొన్ని సామ్యాలు ఉంటాయి. కొన్ని ముఖ్యమైన తేడాలుంటాయి. ఏదయినా ఈ సలహా విధానాన్ని గురించి, దాంపత్య సంబంధాలను గురించి ఇతోధికంగా సారస్వతం తెలుగు భాషలోకి వచ్చేదాకా సలహాకేంద్రాలను ప్రజలు దర్శించక తప్పదు. అంతేకాదు, స్త్రీలలో అక్షరాస్యత 18శాతంగా ఉన్నపుడు పుస్తకాలు ఉండిమాత్రం ఏమి ఉపయోగం? పుస్తకాలు ఉన్నా, చదువరులు వున్నా ప్రతి ఒక్క కేసు ప్రత్యేకమయినదే. దేనికదే విశిష్టం. కనుక బాధితులు ముఖ్యంగా స్త్రీలు సలహాకేంద్రాలను దర్శించి, వారి సమస్యలను సలహాదార్లకు వివరంగా, స్పష్టంగా తెలియజెప్పి, వారు శాస్త్రీయ దృక్పథంతో, పాండిత్యంతో, ప్రజ్ఞతో, ప్రపంచజ్ఞానంతో యిచ్చే సలహాలను పాటించి, వాటిని అనుసరించి తద్వారా జీవితాలను సరిదిద్దుకోవటం, మెరుగు పర్చుకోవటం తప్పనిసరిగా జరగాల్సిన పని.
*

వైవాహిక, కుటుంబ సలహా విధాన మార్గాలు

ఎం. రాధా రమణయ్య

వివిధ అత్యాచారాలకు గురి అయిన స్త్రీలు తమ బాధలను, వారు అనుభవించిన నైచ్యాన్ని ఏకరువు పెడుతుంటే మన చుట్టూ విషాదం, నైరాశ్యం అలముకుంటాయి. సమస్య బహుముఖం. సమస్యయొక్క బృహత్తర స్వభావం ఆ స్త్రీల బాధలను తగ్గించే ప్రయత్నాన్ని విరమింపచేయరాదు. తద్భిన్నంగా జాగృతి పొందిన స్త్రీలు స్వామి వివేకానంద వాక్యాలవల్ల ఉత్తేజితులు కావాలి. "జీవితం బహుస్వల్ప కాలవ్యవధి కలది. ప్రపంచంలోని వ్యామోహాలు అస్థిరమైనవి. ఇతరులకోసం జీవించేవారే జీవించియున్నట్లు లెక్క; తతిమ్మావారు బ్రతికివున్నా చనిపోయినట్లే ఎంచుకోవాలి." అలా ఉత్తేజం పొందిన ప్రతి మహిళ నెలకు ఒక్క మంచి పని అయినా చేయటానికి ప్రతిన పూనాలి; సమస్య తీవ్రతను తగ్గించటానికి సహాయపడాలి. ఒక్క మంచి పని లేక ఒక్క మంచి కార్యం వెయ్యి సదుద్దేశ్యాలకన్నా మెరుగయినది.

ప్రతిదినము ఉదయపు పత్రికలు స్త్రీలపై అత్యాచారాల వార్తలతో నిండి ఉంటాయి. వరకట్న మరణాలు, స్త్రీల హత్యలు, మహిళల ఆత్మహత్యలు, మాన భంగాలు వీటిని గురించిన సమాచారం విపరీత పరిమాణంలో దర్శనమిస్తున్నది. మోసగింపబడి, నిరాదరణకు గురిచేయబడిన అవివాహితమాతల సమస్య ఆందోళన కరంగా ఉంది. వరకట్నంకోసం భార్యలను వేధించడం కొట్టటం సాగుతున్నది. కాగా ఆ వార్తలు బయటికి రావు; వాటిని గురించి ఎవరూ పట్టించుకోరు. అనేక మంది స్త్రీల సమస్యలు ఒకే రకంగా కనబడినా వాటిని గురించి పరిష్కారమార్గాలను అన్వేషించేటప్పుడు 'కేసు'లలోని వైవిధ్యాలను తప్పక పరిగణలోకి తీసుకోవాలి. ప్రతి మనిషికి ఒక విశిష్ట వ్యక్తిత్వము ఉంటుంది. విలువలను గురించి ఒక అవగాహన ఉంటుంది. అతడు లేక ఆమె ఒక ప్రత్యేక మానవ సముదాయానికి చెంది ఉండటం సంభవిస్తుంది. ఇవన్నీ సమస్యను ఎదుర్కొనే వైఖరిపై ప్రభావం చూపిస్తాయి

ఈనాడు సమస్యలతో సతమతమవుతున్న యువతులకు, స్త్రీలకు ఈ దిగువ పేర్కొన్న సహాయాలను, సలహాలను అందించవచ్చును. వైవాహిక సలహా, కుటుంబ సలహా, ఉద్యోగినుల వసతి గృహాలు, తాత్కాలిక ఆశ్రయ స్థానాలు, న్యాయ సలహా కేంద్రాలు వగయిరాలు అలాంటివి. ఈ అత్యాచారాలను

నిరోధించే ప్రయత్నంలో భాగంగా అన్ని స్థాయిలలో 'వైవాహిక జీవిత ప్రబోధ కార్యక్రమాన్ని' ప్రవేశపెట్టవచ్చును. వైవాహిక కుటుంబ సలహా ఒక నూతన వృత్తిగా రూపొందుతున్నది. ఈ వృత్తి సమాజానికి ఏమి చేయగలుగుతుంది అనే అంశాన్ని గురించి ప్రజలలో ప్రబోధం చేయటం ప్రతి నూతన వృత్తికి తప్పని సరియైన పని. ఆ వృత్తి యొక్క సామాజిక పాత్ర ఏమిటి, దాని నైతికసూత్రాలేవి, దాని అనుసరించేవారి ప్రవర్తనా నియమావళి ఎలాంటిది, ఆ వృత్తిని చేపట్టేవారి అర్హతలు ఏమిటి? వీటన్నిటినీ గురించి స్పష్టమైన అవగాహన ప్రజలలో ఏర్పరచాలి.

ఈ సలహా కార్యక్రమంవల్ల ఆశించే ఫలితం ఎలాంటిది ? దేనిని ఆశించాలనే విషయం మీద పలువురికి పలు ఆలోచనలూ, అభిప్రాయాలూ ఉంటాయి. సలహాదారులుగా తయారు కాసున్నవారు, సలహా పొందడానికి వచ్చేవారు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలా నిర్వాహకులు, ప్రభుత్వ సంస్థల అధికారులు ఇలా వీరందరికి సలహాలవల్ల వచ్చే ఫలితాన్ని గురించి వేరువేరు ఊహలు ఉంటాయి. ఈ సలహా ప్రయోగ సందర్భంగా ఇలాంటి ఆశయాలు ఉండడం సహజం.

సలహా విధానంయొక్క అంతిమ లక్ష్యాలను గురించిన ప్రకటనలు సామాన్యంగా ఉంటాయి; అస్పష్టంగా ఉంటాయి. అనేక భావాలు అంతర్భూతంగా ఉండటం కూడా తటస్థిస్తుంది. ఏదైనా ముఖ్యమయిన 5 లక్ష్యాలను పేర్కొనవచ్చు 1) ప్రవర్తనలో మార్పుకు దోహదంచేయటం. 2) సంబంధాలను ఏర్పరచుకోవటం, వాటిని నిలబెట్టుకోవడం విషయంగా సలహాకోరే వ్యక్తి సామర్థ్యతను పెంచటం. 3) సమస్య పరిష్కార విషయంగా క్లయింటు (సలహాకోరే వ్యక్తి) యొక్క శక్తి సామర్థ్యాలను పెంచటం 4) క్లయింటు నిర్ణాయక శక్తిని పెంపొందించటం. 5) క్లయింటులో పరిస్థితులను ఎదుర్కొనగలిగే శక్తియుక్తులను పెంచటం, వాటి అభివృద్ధికి దోహదం చేయటం. ఈ లక్ష్యాలు ఒకదానితో మరొకటి సంబంధంలేకుండా ఉండేవి కావు. కొన్నింటిని కొందరు సిద్ధాంత కర్తలు పదేపదే నొక్కి చెప్పారు.

క్లయింట్లలో అధిక సంఖ్యాకులు తమ వ్యక్తిగత సమస్యలకు పరిష్కార మార్గాలను సలహా విధానంద్వారా ఆశిస్తారు. మానసికంగా బాధకల్గించే పరిస్థితుల్లో ఉన్నవారు బాధయొక్క ఉపశమనాన్ని కోరతారు. ఏదో ఒక నిర్ణయాన్ని చేయటం ఇబ్బందికరంగా తలచేవారు ఏదో ఒక మార్గపు ఎంపిక జరుగుతుందని ఆశపడతారు. ఒంటరితనాన్ని అనుభవించేవారు మానసిక శాంతిని, ఇతరులతో వ్యవహరించే తీరు తెన్నులు బాగుపడే మార్గాల అన్వేషణను అభిలషిస్తారు. కళాశాలలో అధ్యయనం సాగించదలచేవారు కళాశాలలో ప్రవేశాన్ని లేక ఆర్థిక సహాయాన్ని కాంక్షిస్తారు.

తమ చదువులలోకాని, ప్రయత్నాలలో కాని పరాజయాన్ని పొందబోయేవారు తమ పరాజయాలను విజయాలుగా మార్చుకునే పద్ధతి కోసం ఆరాటపడతారు. ఉద్యోగ విషయంగా ప్రయత్నాలు చేసేవారు వెంటనే ఉద్యోగం రావాలని, పనిలో తృప్తి ఒనగూడాలని, త్వరలో పై ఉద్యోగానికి పోవాలని ఇవన్నీ సలహా విధానం ద్వారా పొందాలని అనుకుంటారు. (షార్టుజెర్ & స్టోన్ 1974)

చాలామంది క్లయింట్లు తమకు లేక తమ కొరకు, సలహా ప్రక్రియలో భాగంగా, ఏదయినా జరగాలని భావిస్తారు. అంతిమంగా క్లయింటే ఏదయినా చర్య తీసుకోవాలని, నిర్ణయించాలని, మారాలని, పరిణామం చెందాలని సలహాదారులు క్లయింట్లకు తెలియజెప్పాలి. అంతేకాక క్లయింట్లు విషమ పరిస్థితుల్లో చిక్కుకుని పరిస్థితి మెరుగుపడాలని ఆశిస్తూ సలహాకు వస్తారు. పరిస్థితులు విషమించకుండా నిరోధించేదానికి, క్లయింటులో అభివృద్ధికరమైన మార్పు తేవడానికి సలహా పని చేయాలని సలహాదార్లు లక్ష్యంగా పెట్టుకుంటారు. క్లయింట్ల తక్షణ అవసరాలను సలహాదార్లు తీర్చాలి. అంతేగాక సలహా విధానం ద్వారా అంతిమ లక్ష్యాలను, ఈలోగా కొన్ని లక్ష్యాలను సాధించటానికి కృషి చేయాలి.

సలహా యిచ్చే వాతావరణంపై సలహాదార్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. గది విస్తీర్ణం, ఆసనాలు అమర్చే విధానం, ఏకాంతత, వెలుతురు, గది అందచందాలు అన్నీ సలహా విధానంపై ప్రభావం కలిగి ఉంటాయి. క్లయింటుకూ సలహాదారుకూ మధ్య సన్నిహిత సంబంధం ఏర్పరచడానికి ఉపకరిస్తాయి.

క్లయింటుకూ సలహాదారుకు మధ్య నమ్మకం, విశ్వాసం పెరగటానికి వారి మధ్య రహస్యాలను కాపాడే సంబంధం అత్యవసరం. ఏ పరిస్థితుల్లో క్లయింటు తెలియపర్చిన విషయాలను ఇతరులకు తాము చెప్పవలసి ఉంటుందో వాటిని క్లయింటుకు సలహాదారు స్పష్టంగా చెప్పాలి.

సలహా ప్రక్రియ మున్ముందుగా ఊహించగలిగిన దశలలో సాగుతుంది. ప్రతి దశకు నిర్దుష్టంగా కొన్ని కార్యక్రమ నియమాలూ, వృత్తి నైపుణ్యమూ ఉంటాయి. సలహాదారు క్లయింటుతో భేటీ ప్రారంభించి అతనితో/ ఆమెతో సన్నిహితత్వాన్ని సాధించడం మొదటిది. సమావేశంలో క్లయింట్ల పాత్ర ఏమిటి, సలహాదారు పాత్ర ఏమిటి అని తెలుసుకుని దానికనుగుణంగా సమావేశం ఎలా జరపాలో నిర్ణయించి నడపటం రెండవది. అలాగే దాంట్లో క్లయింటు ఆశించేదేమిటి, రహస్యాలను దాచగల సంబంధం, సమావేశ కాలపరిమితి ఇవి కూడా

ప్రాధాన్యత వహిస్తాయి. అవసరమనుకున్నపుడు క్లయింట్లను ఇతర సలహాదారు లకు అంటే శారీరకవైద్యుల, మానసిక వైద్యుల ఉద్యోగ సంబంధమయిన సలహాదారుల వద్దకు పంపడం, అంతేకాక ఇతర సంస్థలవద్దకు ఉదాహరణకు పోలీసులు, న్యాయసలహా విభాగంలాంటివి...పంపడం చివరిదశ.

మాటలుకాక ఇతరత్రా ప్రవర్తన సలహా ప్రక్రియలో ముఖ్యపాత్ర వహి స్తుంది. క్లయింట్ల మాటలేకాక వారి ఇతర ప్రవర్తన కూడ ఎంతో తెలియచేస్తుంది. అలాగే సలహాదారు యొక్క ప్రవర్తన క్లయింట్లపై ప్రభావం కలిగివుంటుంది.

సలహా ప్రక్రియ ప్రథమ దశలో సలహాదారు క్లయింటుతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకోవాలి. క్లయింటు పరిస్థితిని బాగుచేయటానికి తగిన వాతావర ణాన్ని సృష్టించాలి. ఇందులో సలహాదారు వ్యక్తిత్వం, సలహా క్లయింటుకు అంద చేసే విధానం, సలహాదారు ప్రావీణ్యత, నిశ్శబ్దంగా క్లయింటు కథ వినడం, ఆమె నుండి/ అతనినుండి విషయసేకరణ ప్రజ్ఞ, కేసుయొక్క ముఖ్యాంశాల గుర్తింపు ఇవి సలహా ప్రక్రియయొక్క అన్ని దశలలోను ఉపయుక్తం అవుతాయి.

ఒకసారి సలహా ప్రక్రియ మొదలు కాగానే వాతావరణం అనుకూలంగా మారుతుంది. క్లయింటు తనను తాను అవగాహన చేసుకోవటం,తనుగా పరిస్థితులను పరిశోధించటం ప్రారంభం అవుతుంది. తద్వారా కోరిన మార్పులు ప్రవర్తనలో సమర్థవంతంగా సంభవిస్తాయి. కొంత ప్రావీణ్యతను సలహాదారు ఈ సందర్భ ముగా వినియోగించవలసి వస్తుంది. క్లయింటు తానుగా పరిస్థితులను మార్పు చేయ టానికి ఉద్యమించినా ప్రత్యేక సహాయాన్ని ఆశించే క్లయింట్లకోసం సలహాదారు కొన్ని చర్యలను తీసుకోక తప్పదు.

అత్యాచారాలకు దోపిడికి గురయ్యే బాలికలకు, స్త్రీలకు కుటుంబ సలహా కేంద్రాలు అనేక సేవలు అందిస్తాయి. పరిస్థితిని బాగుచేయటానికి ఉపకరించేవి. బాధితులకు సహాయం చేసేవి, దుర్మార్గ పరిస్థితులు ఉద్భవించకుండా ఉండేవి అవి. ఈనాడు హైదరాబాదులో రెండు కుటుంబ సలహా కేంద్రాలున్నాయి. ఒకటి సోషల్ వెల్‌ఫేర్ రాష్ట్రి సలహాసంఘ కార్యాలయం ఉంది. రెండోది మహిళా భ్యుదయ సంస్థ ఆధ్వర్యాన కి, ఎం. ఐ. జీ. హెచ్‌లో నడుస్తున్నది. కేంద్రంలో ఒక సలహాదారు పనిచేస్తుంటారు. ఆమె మానసిక శాస్త్రంలో, సామాజిక శాస్త్రంలో ప్రవీణులయి ఉంటారు. శిక్షణ పొందిన ఒక సోషల్ వర్కరు ఆమె సహాయకు లుగా పనిచేస్తారు. మనిషియొక్క వ్యక్తిత్వాభివృద్ధిని, పెరుగుదలను దోహదం చేసే మానవ సామర్థ్యతను వీలయినంతవరకు పెంచడమే సలహాదారు అంతిమ లక్ష్యం.

ప్రవర్తనా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన వ్యక్తియే సలహాదారుగా నుండదగును. ఆమె క్లయింట్లతోనే పనిచేయడం మాత్రమే కాక క్లయింట్ల కుటుంబాలు, పని ప్రదేశాలను గురించి శ్రద్ధ వహిస్తారు.

ఒకటి రెండు సమావేశాలలో దంపతులను బాధించే సమస్యలను సలహాదారు గుర్తించగలగాలి, సంఘర్షణ కారణాలను పసిగట్టగలగాలి. ఒక్కొక్కపుడు అది కేవలం అపోహల ఫలితం కావచ్చును లేక వ్యక్తిగత విలువల సంఘర్షణ ఫలితం కావచ్చును. అనేక సందర్భాలలో భార్య తనుగానో లేక కుటుంబ సభ్యుని వెంటబెట్టుకునో ముమ్ముందుగా రావడం జరుగుతుంది. తరువాత భర్తను పిలువనంపడం సంభవిస్తుంది. భర్త కనుక మరో స్త్రీతో సంబంధం పెట్టుకోకపోయినా లేక మద్యపానపు అలవాటుకు బానిస కాకపోయినా భార్యాభర్తల మధ్య ఉద్వేగపరమైన సత్సంబంధాలను నెలకొల్పటం సాధ్యమే. ప్రతి "కేసు"లోను అనేక విధాల "కౌన్సిలరు" భార్యాభర్తలను కలపటానికి ప్రయత్నం చేస్తారు. వివాహబంధాన్ని విచ్ఛిన్నం చేసుకోవాలని భార్యాభర్తలు ఇరువురు కాని, అందులో ఒకరు కాని కృతనిశ్చయులయినపుడు సలహాదారు మహిళ పక్షం వహించి విడాకులు, మనోవర్తి మొదలయిన వాటికోసం న్యాయసహాయం అందించే కేంద్రాలకు పంపుతారు. విడాకులు, మనోవర్తి వచ్చిన తరువాత ఆ కేసుతో కేంద్రం సంబంధం పెట్టుకొని ఆమెకు మానసికంగాను వృత్తివిద్యాపరంగాను పునరావాసము ఏర్పరుస్తుంది, అంటే మరల ఆమెకు పునర్వివాహం చేసుకోటానికి, ఉద్యోగం పొందటానికి సహాయం చేస్తుంది.

కేసు విచారణలోని జాప్యాన్ని తగ్గించడానికి, కార్య విధాననియమావళి వల్ల బాధలను తప్పించడానికి కుటుంబకోర్టులను దేశమంతటా నెలకొల్పడం అవశ్య కర్తవ్యం.

ఒక మనిషి వ్యక్తిత్వానికి సంబంధించిన రుగ్మత అయితే క్లయింట్లను సలహాదారు మానసిక వైద్యుని దగ్గరకు పొమ్మని సలహా ఇస్తుంది. క్లయింట్ల భర్తకు/ భార్యకు కొనసాగవలసిన సలహా చెప్తుంది. ఎంతో పెద్ద మానసిక వ్యాధి అయితే తప్ప సామాన్య మానసిక వ్యాకులత నయమవుతాయని, క్లయింటు మానసిక రుగ్మత తప్పక నయమయి, ఆమె ఆరోగ్యవంతురాలయి, అందరిలాగే సుఖముగా జీవించగలదని సలహాదారు క్లయింటు భర్తకు నచ్చచెప్తుంది. శారీరక మానసిక వ్యాధుల పరిజ్ఞానం, వాటి లక్షణాలు పరిచయం సలహాదారుకు ఎంతగా

ఉండాలి. అవయవాల లోపం, ఆదాయాన్ని కోల్పోవటం, బంధుమరణం, సంతాన ప్రాప్తి కలుగకపోవటం ఇవి మనిషిలో మానసికంగా క్రుంగిపోవటాన్ని విషాదాన్ని కలుగజేస్తాయి. అలాంటి మనుషులకు నిద్ర పట్టకపోవటం, ఆందోళన కలగడం, మామూలుగా స్పందించకపోవడం అనే బాధలు కలుగుతాయి. వారికి ఉద్వేగ పరంగా ఊతను ఇవ్వాలి. వారు తమ విషాదయోగం నుండి బయటపడటానికి వారికి సహాయం చెయ్యాలి.

నిరాదరణకు గురి అయిన అవివాహిత మాతల కేసులను సలహాకేంద్రం సానుభూతితో పరిశీలించాలి. అలాంటి కేసులలో ఆమెను తిరిగి స్వీకరించమని ఆమె కుటుంబాన్ని ప్రోత్సహించాలి. అది సాధ్యం కాకపోతే ఆమె స్త్రీల తాత్కా-లిక ఆశ్రయానికో లేక ఉద్యోగినుల వసతిగృహాలకో పంపాలి.

సలహాకేంద్రానికి సహాయం చేయటానికి ఒక వైద్యుడు, ప్లీడరు, మానసిక శాస్త్రజ్ఞురాలు, సామాజిక సేవకురాలు వగయిరాలు ఉండాలి. వీరి సంఘం సలహా కేంద్రపు కేసులను నిర్ణీత కాలవ్యవధితో జరిగే సమావేశాలలో సమీక్షించాలి. ఆ చర్చల ఫలితంగా వచ్చే సూత్రీకరణ మున్ముందు కేసులలో ఉపయోగపడుతుంది.

ఇంతవరకు చెప్పినట్లు సలహాకేంద్రం మున్ముందుగా పరిస్థితిని మార్పు చేయటానికి, క్లయింటుకు పునరావాసం కల్పించటానికి ఉపకరిస్తుంది. ఇలాంటి కేలుసు మరల తలయెత్తకుండా చేయటం రెండవ విధి. ప్రజలలో ప్రబోధం చేయడం మూడవ కర్తవ్యం. విద్యకు మానవీయ దృక్పధాన్ని, బహువిధ అవకాశా లున్న సమాజంవైపు దృష్టి సారించే విధానాన్ని సంతరించటానికి "కౌన్సిలింగు" యొక్క 2, 3 కర్తవ్యాలు ఎంతో సాయపడతాయి. దీనినే "కుటుంబ జీవిత ప్రబోధం" అని పేర్కొనవచ్చును. దీనిని ప్రజాజీవితం యొక్క అన్ని స్థాయిల లోను ప్రవేశపెట్టవచ్చును. ఎందుకంటే మనిషి ప్రాణిగా మొదలయి సామాజిక జీవిగా మారటం తద్వారా అతని/ ఆమె యొక్క వ్యక్తిత్వం మారడం చూస్తు న్నాము. "కుటుంబ జీవిత ప్రబోధం" (Family Life Education) శిశువు జన్మించక ముందునుండే ప్రారంభం అవుతుంది. ఆ ప్రబోధ కార్యక్రమం యొక్క భాగాలు ఇలా ఉంటాయి. 1. తల్లియొక్క శిశువుయొక్క ఆరోగ్యరక్షణ 2. శిశువుకు మార్గదర్శకత్వం 3. విద్యార్థులకు సలహా 4. వివాహాత్పూర్వ సలహా 5. వైవాహిక కుటుంబ సలహా 6. వృద్ధులకు సలహా మొదలయినవి అవి. ఈ విషయంగా ఒక ప్రత్యేక సెమినారును నిర్వహించడం అవసరం.

మహిళల దృక్పథంతో ఎంతో తీవ్రమయిన మార్పు వస్తున్నది. సమాజంలో స్త్రీల సంప్రదాయ పాత్రను గురించిన భావన ఎంతో బలవత్తరమయిన మార్పుకు లోనవుతున్నది, స్త్రీల యెడ ఉన్న అహేతుక విశ్వాసాలు, వైఖరులు వీటి కోటలు బదాబదలవుతున్నాయి. అయినప్పటికి, అభ్యున్నతి పొందిన దేశాల స్త్రీల స్థితి గతుల కన్న భారతీయ మహిళల పరిస్థితి దరహంమీద... ఎంతో వెనుకబడి యున్నది. వైవాహిక కుటుంబసలహా, వివాహోత్పూర్వసలహా, వృత్తిపరమయిన సలహాలాంటి మానవ సహాయక సేవా కార్యక్రమాలు అత్యధికంగా భారీఎత్తున అవసరమవుతున్నాయి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలూ కుటుంబ జీవితప్రబోధ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి తద్వారా స్త్రీలలో బలవత్తరమయిన జాగృతిని, చైతన్యాన్ని పెంపొందించడం అత్యవసరం.

వైవాహిక జీవితం : సఖ్యత, సామరస్యం

— మల్లాది సుబ్బమ్మ

జీవిత భాగస్వాములైన ఒండొరులయెడ కొన్ని నైతిక బాధ్యతలు వుంటాయి స్నేహరూపంలో నిర్వర్తించాల్సిన జీవిత లక్ష్యాలు కూడా లేకపోలేదు. మంచివారు చెడ్డవారు అనే రెండు రకాల వ్యక్తులు వుంటారు సమాజంలో. స్వతహాగా మంచి తనం అందరిలో వుంటుంది. భాగస్వామిలోని మంచిని ప్రోత్సహిస్తే అది ప్రస్ఫుటిస్తుంది అందుకు ఓర్పు, నేర్పు, స్వార్థత్యాగమూ కావాలి. ఒకరు మనసారా రెండోవారి బాగుకోరితే వారూ వారి శ్రేయస్సు కోరతారు. అలాంటి ఇచ్చి పుచ్చుకో గల సౌశీల్యం భార్యా భర్తల ఇద్దరిలోనూ వుండాలి. ప్రియులయెడ దూషణరహిత సంభాషణ చాలా ఉత్తమం; అవసరం కూడాను. అలాంటి నాగరికుణ్ని చూచి అనాగరికుడు సిగ్గుపడతాడు కాని తానెన్నటికీ గర్వపడడు. తన ప్రియుని మేలు కోరి చెప్పే నిజం అప్రియమైనా చెప్పే విధం ప్రియంగా వుండాలి. ఒండొరులు ప్రేమించుకోవడం, ప్రేమలో వుండటం ఒకటికాదు. ప్రేమలో వుండటమనేది ఒక స్థితి. ప్రేమించడమనేది ఒక క్రియ. అదే అసలైన ప్రేమ స్వరూపం. ఒండొరులపై సానుభూతి కేవలం మానసికమే కాకుండా నిత్యజీవితంలోకూడా రాణించాలి. ముఖ్యంగా ప్రేయసీ ప్రియులలో అంతరంగాలను అతికించగల అపూర్వకారణం అన్యోన్య ప్రేమకుంది. అది నిజమైన అనురాగం గల దంపతులలో మాత్రమే గోచరిస్తుంది. జీవిత భాగస్వామిని తన్నుగా చూడగల ధీశక్తి వున్న సంసారంలో అన్యోన్యతా ఆప్యాయతలకు కొరవవుండదు ఒకరు రెండోవారి చర్యను అర్థం చేసుకోటానికి ప్రయత్నించాలి. అలాంటి ప్రయత్నమే లేకపోతే జీవితమే వ్యర్థమవుతుంది.

మంచి స్నేహితులుగా భార్యాభర్తలు మనగలగడం జీవిత పరమావధి కావాలి. ఒక్కో సమయంలో స్నేహానికి త్యాగంకూడా గీటురాయి కావచ్చు. అప్పుడు వారు రెండోవారికి త్యాగం చేస్తున్నట్లు భావించరు. నిజమైన స్నేహానికి బాహ్య ప్రకటన అవసరం. అది క్రియారూపంలో మిళితమై వుంటుంది. మిత్రుడు ఏడిపిస్తాడు, శత్రువు నవ్విస్తాడు అనేది ఒక లోకోక్తి. అందువల్లే ప్రియులకు చేదు నిజాలు చెప్పక తప్పదు. ఇద్దరు విభిన్న వ్యక్తులమధ్య సంబంధం వారి వ్యక్తిత్వాలను కలిపివేయలేదు. వారివారి ప్రత్యేకతను పెంచుతుంది. అలాంటి స్నేహసంపదను భార్యాభర్తలలో చూచి ప్రజలు గర్వించాలి.

తొలిచూపులోనే ప్రేమపుడుతుంది అని అంటారు కాని అది ప్రేమకాదు, ఆకర్షణ. అది నిత్యం జరిగే సంఘటనే. తొలిచూపులోనే ప్రేమ పుట్టదు. తాత్కా

జీవిత భాగస్వాములైన ఒండొరులయెడ కొన్ని నైతిక బాధ్యతలు వుంటాయి స్నేహరూపంలో నిర్వర్తించాల్సిన జీవిత లక్ష్యాలు కూడా లేకపోలేదు. మంచివారు చెడ్డవారు అనే రెండు రకాల వ్యక్తులు వుంటారు సమాజంలో. స్వతహాగా మంచితనం అందరిలో వుంటుంది. భాగస్వామిలోని మంచిని ప్రోత్సహిస్తే అది ప్రస్ఫుటిస్తుంది అందుకు ఓర్పు, నేర్పు, స్వార్థత్యాగమూ కావాలి. ఒకరు మనసారా రెండోవారి బాగుకోరితే వారూ వారి శ్రేయస్సు కోరతారు. అలాంటి ఇచ్చి పుచ్చుకోగల సౌశీల్యం భార్యాభర్తల ఇద్దరిలోనూ వుండాలి. ప్రియులయెడ దూషణరహిత సంభాషణ చాలా ఉత్తమం; అవసరం కూడాను. అలాంటి నాగరికుణ్ణి చూచి అనాగరికుడు సిగ్గుపడతాడు కాని తానెన్నటికీ గర్వపడడు. తన ప్రియుని మేలు కోరి చెప్పే నిజం అప్రియమైనా చెప్పే విధం ప్రియంగా వుండాలి. ఒండొరులు ప్రేమించుకోవడం, ప్రేమలో వుండటం ఒకటికాదు. ప్రేమలో వుండటమనేది ఒక స్థితి. ప్రేమించడమనేది ఒక క్రియ. అదే అసలైన ప్రేమ స్వరూపం. ఒండొరులపై సానుభూతి కేవలం మానసికమే కాకుండా నిత్యజీవితంలోకూడా రాణించాలి. ముఖ్యంగా ప్రేయసీ ప్రియులలో అంతరంగాలను అతికించగల అపూర్వకారణం అన్యోన్య ప్రేమకుంది. అది నిజమైన అనురాగం గల దంపతులలో మాత్రమే గోచరిస్తుంది. జీవిత భాగస్వామిని తన్నుగా చూడగల ధీశక్తి వున్న సంసారంలో అన్యోన్యతా ఆప్యాయతలకు కొరవవుండదు. ఒకరు రెండోవారి చర్యను అర్థం చేసుకోటానికి ప్రయత్నించాలి. అలాంటి ప్రయత్నమే లేకపోతే జీవితమే వ్యర్థమవుతుంది.

మంచి స్నేహితులుగా భార్యాభర్తలు మనగలగడం జీవిత పరమావధి కావాలి. ఒక్కో సమయంలో స్నేహానికి త్యాగంకూడా గీటురాయి కావచ్చు. అప్పుడు వారు రెండోవారికి త్యాగం చేస్తున్నట్లు భావించరు. నిజమైన స్నేహానికి బాహ్య ప్రకటన అవసరం. అది క్రియారూపంలో మిళితమై వుంటుంది. మిత్రుడు ఏడిపిస్తాడు, శత్రువు నవ్విస్తాడు అనేది ఒక లోకోక్తి. అందువల్లే ప్రియులకు చేదు నిజాలు చెప్పక తప్పదు. ఇద్దరు విభిన్న వ్యక్తులమధ్య సంబంధం వారి వ్యక్తిత్వాత్వాలను కలిపివేయలేదు. వారివారి ప్రత్యేకతను పెంచుతుంది. అలాంటి స్నేహ సంపదను భార్యాభర్తలలో చూచి ప్రజలు గర్వించాలి.

తొలిచూపులోనే ప్రేమపుడుతుంది అని అంటారు కాని అది ప్రేమకాదు, ఆకర్షణ. అది నిత్యం జరిగే సంఘటనే. తొలిచూపులోనే ప్రేమ పుట్టదు. తాత్కా

లిక ఆకర్షణ ప్రేమ క్రిందికి రాదు. మోహానికి ప్రేమకూ తేడా వుంది. ఒక వ్యక్తి యొక్క నడకను చూచి, సంభాషణను విని, హాస్యధోరణిని తిలకించి, శారీరక సౌందర్యాన్ని గమనించి మరోవ్యక్తి ఆకర్షణకు లోను కావచ్చు. అది అంతా ప్రేమ అని భావిస్తే జీవితంలో ఎదురుదెబ్బ తినవచ్చు.

ఇద్దరు వ్యక్తులను సన్నిహితం చేసేది ప్రేమ. పరస్పరగౌరవం, అభిమానం, సహనం సర్దుకు పోవడం, ఒకరికొరకొకరు ప్రయత్నించడం ప్రేమ లక్షణాలు. అది స్త్రీ పురుషుల సన్నిహితత్వాన్ని కోరుతుంది. అది సహజం. ఒకరికి మరొకరు చేరువయ్యాక సెక్సు వారి సంబంధాలలో ప్రవేశిస్తుంది. దాంతో ప్రేమ ఫలిస్తుంది. పుష్పిస్తుంది. సంతృప్తినిస్తుంది.

ప్రేమించే అవతలి వ్యక్తిని సొంతం చేసుకోవటంకాదు. అవతలి వ్యక్తిలోని మానవతను గ్రహించడమే ప్రేమలక్షణం. మృదుభాషణాన్ని, నడతను, చిరునవ్వునూ, చూపులను ప్రేమించేది నిజమైన ప్రేమకాదు. పరిస్థితులలో మార్పువస్తే మారేది ప్రేమ కాదు. కొన్ని లక్షణాలుపోతే పోయేది ప్రేమ కాదు. అది కాలంతో పాటు మారదు. చిరకాలం వుంటుంది. తుఫానులను తట్టుకుంటుంది. దానికి చలనం లేదు. ప్రేమ వున్న చోట విశ్వాసం కూడా వుంటుంది. ప్రేమ మోహం కంటే ఉన్నతమైనది; శృంగారం కంటే విలువైనది ప్రేమ, దానికి హద్దులు, అవధులు లేవు. శృంగారాన్ని కొలవడానికి సాధనాలుండవచ్చు. కాని ఇది ప్రేమ అని నిర్వచించటానికి ఏ కొలమానమూ లేదు. ప్రేమ అంటే సంతోషంతో జీవించడం, భాగస్వామ్యం గలిగివుండడం. ప్రతి వైవాహిక నౌకకు అది ధ్రువనక్షత్రం లాంటిది.

జీవిత భాగస్వామి అభ్యున్నతికోరే సహృదయమే దాంపత్య జీవితానికి గీటురాయి. ఒకరి పొరపాట్లను ఒకరు సహనంతో సానుభూతితో చూడాలి కాని తొందరపాటువల్ల పరిస్థితులు విషమించవచ్చు. మానవజీవితం అలలలాంటిది. ధైర్యంగా స్థిరచిత్తంతో, దృఢసంకల్పంతో అధిగమిస్తే ఆనందదాయకం అవుతుంది. ఆటుపోట్లకు అదిరిపడితే అవి మనలను తుడిచి పెడతాయి. సంసార నౌకను ఇద్దరూ చుక్కాని కావాలి కాని, భర్త మాత్రమే కారాదు. అనురాగ సమ్మిశ్రితమైన సహచర్యం ఒక కళ. పరస్పరానుభూతులతో పరిమళించు జీవన గమనం. దంపతుల సంబంధమన్నది ఆలుమగలలోని మానవత్వాన్ని పరిపుష్టం చేస్తుంది. సంకల్ప వికల్ప సమన్వయ సాధనకు ప్రేమా, పట్టుదల, అభిమానం అవసరమవుతాయి. దానికై త్యాగం చాలా అవసరం. అలా అర్థం చేసుకున్న జీవితాలు ఆనందమయ తరంగాలవుతాయి.

సంస్కారమున్న వారికే చెల్లుతుంది. చిత్తశుద్ధి, పరిపక్వదశ, స్వచ్ఛమైన ప్రేమ లేనివారికి యావజ్జీవం ఒకే భార్య ఒకే భర్త అనేది బంధమేకాక బానిసత్వమవుతుంది అంతేకాదు ఆ దాంపత్యాన్ని వ్యభిచారమని నిర్వచించినా తప్పులేదు. రోజూ తిట్టుకుంటూ, కొట్టుకుంటూ, మరణాన్ని కోరుకుంటూ రాత్రివేళకు రాజీపడే దంపతులు మనకు ఆదర్శం కాదు. ఈ ప్రపంచంలోని అనంత సౌందర్యాన్ని, విశాల పరిధి గల ఆకాశమంత ప్రేమను, సాటిలేని సద్గుణాలను తన భాగస్వామిలో చూడగల్గిన దంపతులే మనకాదర్శం. అలా మనసారా ప్రేమించుకున్న వారి హృదయాలలో వేరొకరికి స్థానం వుండదు. ప్రేమ, స్పందన, సౌందర్యాలతో పరిపూర్ణత్వంచెంది రససిద్ధినిపొందే అనురాగ దాంపత్య జీవితమే వివాహానికి లక్ష్యం.

పరస్పర ప్రేమ, తపన, ఆకర్షణలేని శూన్య జీవితానికి బలవంతంగా తమ శరీరాలప్పజెప్పటం కంటే ధైర్యంగా విడిపోగల స్థిరచిత్తం ఆధునిక వివాహవ్యవస్థలో వుంటుంది. అందుకే ఆ వివాహాలు కావాలని పోరాటం సాగుతుంది. ఎక్కడ పరస్పర ప్రేమ, గౌరవం వుంటాయో ఎక్కడ పరిపూర్ణ స్వేచ్ఛాసమానత్వాలు వుంటాయో అక్కడ ఆనందానుభూతులు వెల్లివిరుస్తాయి. కనుక ఆ స్థితి వివాహంలోనికి వచ్చిన నాడే దాంపత్య జీవితం సార్థకమవుతుంది. ఆ జీవితాలకు లక్ష్యసిద్ధి కలుగుతుంది.

ఈనాటి వివాహాలు రెండు రకాలుగా ఉన్నాయి—పెద్దలు ఏర్పాటు చేసిన పెండ్లిండ్లు, వధూవరులు ప్రేమించుకొని నిర్ణయించుకున్నవి. మొదటిదానిలో కలిసి ఉందామనే సంకల్పం ముందు, తదుపరి తద్వారా ప్రేమాభిమానాలు; రెండవదానిలో ముందు ప్రేమ, తరువాత కలిసి కాపురం చేద్దామనే సంకల్పం. ఏదైనా, కలిసి కాపురం చేయటం రెండింటిలోనూ ఉంటుంది. దాంపత్య జీవితం సుసంపన్నం కావాలంటే ఏయే అంశాలు ఏర్పడతాయో పైన చర్చించటం జరిగింది. ప్రేమ నశించిన వైవాహిక జీవితం ఏంత నిస్సారమో, కేవలం ప్రేమభావన మాత్రం ఉండి తదితర గుణాల సతీపతులలో లోపిస్తే ఆ కాపురం దుఃఖభాజనమవుతుంది. కనుక సమతుల్య భావనతో ఈ దశలోకి యువతీయువకులు అడుగిడడం ఆవశ్యకర్తవ్యం. అలా జరగనినాడు వారు అనవసరంగా ప్రమాదాలను కొనితెచ్చుకున్న వారవుతారు. సభ్యత, సామరస్యం వెల్లివిరిసే దాంపత్య జీవితం సుఖప్రదం అవుతుందనడంలో అతిశయోక్తిలేదు.